RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 91 శుక్రవారం 14 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే

- ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్ అత్యుత్తమ గమ్యస్థానం అన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా సదస్సులో తెలంగాణ విజన్ ఆవిష్కరణ
- చైనా ప్లస్ వన్ మోడల్‌కు తెలంగాణనే ప్రపంచ సమాధానం అని స్పష్టీకరణ
- పెట్టుబడులు పెట్టాలనుకునే ప్రపంచ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి భరోసా
- హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రఖ్యాత ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే ఖర్చుతో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు




భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే ప్రపంచ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, భద్రత, భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన అమెరికా–భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న సీఎం, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ఆవిష్కరించి, రాష్ట్రంలోని అవకాశాలను వివరించారు.దేశంలోనే అత్యధిక యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో తెలంగాణ దూసుకుపోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో సహా ఏ పార్టీ అధికారంలో ఉన్నా, పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని, ఈ విషయంలో రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉందని - మిగతా 2 లో

## నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలను లాభాల్లోకి తెస్తాం



- ఆర్టీసీ డిపోలను లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకం
- ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం
- ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని అధికారులకు ఆదేశం
- కొత్త కాలనీలకు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలని సూచన

నష్టాల్లో ఉన్న డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఆర్టీసీ ఉన్నతాధికారులతో - మిగతా 2 లో

## తెలంగాణలో 'బాల భరోసా'

- చిన్నారుల కోసం సరికొత్త పథకం
- ఐదేళ్లలోపు చిన్నారుల కోసం 'బాల భరోసా' పథకం
- రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది చిన్నారులకు ఉచిత వైద్య సేవలు
- వివిధ అనారోగ్య సమస్యలకు శస్త్రచికిత్సలు సహా పూర్తిస్థాయి చికిత్స
- ఆరోగ్యశ్రీ, సీఎం సహాయ నిధికి ఈ పథకం అనుసంధానం
- వైద్య, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పథకం అమలు

2 లో..

## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు

- జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా
- ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూడొద్దన్న ఒమర్ అబ్దుల్లా
- ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో కశ్మీర్ ప్రజలపై వివక్ష వద్దని సూచన
- అమాయకులను చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని వ్యాఖ్య



ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌కు చెందిన వారిపై, ముఖ్యంగా కశ్మీరీ ముస్లింలపై వివక్ష చూపించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారు.ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని అన్నారు. గురువారం - మిగతా 2 లో

## నేడు ఉదయం 8 గంటల నుంచి జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు




2 లో

- రిటర్నింగ్ ఆఫీసర్ కర్ణన్
- ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడి
- 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతితో 42 టేబుళ్లను ఏర్పాటు చేశామన్న ఆర్వో
- 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేస్తామ్న ఆర్వో కర్ణన్

## విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

- ఒకేరోజు 5 కంపెనీలకు లోకేశ్ భూమిపూజ
- ఉత్సాహంగా పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, ప్రజలు
- సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్, టెక్ తమ్మిన తదితర కంపెనీలకు లోకేశ్ భూమిపూజ
- వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి భూమిపూజ



2 లో

## వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదు

- విశాఖలోని నోవాటెల్‌లో నిర్వహించిన ఇండియా - యూరప్ బిజినెస్ సమావేశంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ఇండియా- యూరోప్ బిజినెస్ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబు
- హాజరైన పలు కంపెనీల చైర్మన్లు, సీఈవోలు, సీఐఐ ప్రతినిధులు
- క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ అమరావతిలో అందుబాటులోకి రానుంది
- పెట్టుబడులకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం
- మేము ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ముందుకెళ్తున్నామన్న సీఎం చంద్రబాబు




విశాఖలో గూగుల్ భారీ పెట్టుబడులతో అడుగు పెట్టనుందని రూ.50 వేల కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలోని నోవాటెల్‌లో నిర్వహించిన ఇండియా - యూరప్ బిజినెస్ సమావేశంలో పాల్గొన్న సీఎం సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో భారతీయులదే కీలకపాత్ర అని పేర్కొన్నారు. ఇండియా–యూరప్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సీఎం చెప్పారు.సీఎం చంద్రబాబు అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ అందుబాటులోకి రానుందని ఇంక పెట్టుబడులకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని - మిగతా 2 లో

## విశాఖ అభివృద్ధికి నేవీ సహకరించాలి

- సీఎం చంద్రబాబుతో ఈస్టర్న్ నావల్ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ
- విశాఖ అభివృద్ధి, రక్షణ రంగ పరిశ్రమలపై ప్రధానంగా చర్చ
- రాష్ట్రానికి డిఫెన్స్ కంపెనీలు, స్టార్టప్‌లను ఆహ్వానించాలని నిర్ణయం
- నాలెడ్జ్, టూరిజం హబ్‌గా విశాఖ.. నావీ సహకారం కోరిన సీఎం
- నేవీ ప్రాజెక్టులకు అవసరమైన భూమి ఇస్తామని చంద్రబాబు హామీ



సీఎం చంద్రబాబుతో తూర్పు నౌకాదళ కమాండింగ్–ఇన్–చీఫ్, వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా విశాఖ భవిష్యత్ ప్రణాళికల్లో నేవీ భాగస్వామ్యంపై ఇరువురి మధ్య కీలక చర్చ జరిగింది.ఈ సమావేశంలో వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా తూర్పు నౌకాదళ కార్యకలాపాలను ముఖ్యమంత్రికి వివరించారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 14 - 11 - 2025

# సంపాదకీయం

## విశాఖ సదస్సుతో విజన్ 2047కు శ్రీకారం

ఏ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికైనా పెట్టుబడులు పునాది వంటివి. అవి అభివృద్ధికి ఇంధనంగా, గమ్యానికి దిక్సూచిగా పనిచేస్తాయి. అందుకే పెట్టుబడుల సదస్సులకు రాష్ట్రాలు అంత ప్రాముఖ్యతనిస్తాయి. వాటి ద్వారా వివిధ దేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తుంటాయి. గ్లోబల్ యుగంలో ఒక దేశం లేదా రాష్ట్రం కేవలం మనుగడ సాగించడమే కాకుండా, అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా వెలుగొందాలంటే నిరంతరం ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించేలా ఉండాలి.గతంలో రాష్ట్రంలో పెట్టుబడుల సదస్సులు నిర్వహించినప్పుడు ఏం జరిగిందో ప్రజలందరూ చూశారు. అప్పుడు కుదుర్చుకున్న ఎంఓయూల వల్ల ఎన్ని పరిశ్రమలు వచ్చాయో, అవి ఎక్కడ ఉన్నాయో తెలియని అయోమయ దుస్థితి ఏపీలో నెలకొన్నది. అమరావతి రూపశిల్పి, ఆంధ్ర రాష్ట్ర పునర్ నిర్మాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విశాఖ వేదికగా నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో 45 దేశాల నుంచి 300 మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు. రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు జరగనున్నాయి. ఇప్పటికే కొన్ని పరిశ్రమలు లాండ్ అవ్వగా మరికొన్ని నవంబర్‌లో శంకుస్థాపనలు చేసుకోనున్నాయి. అందులో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ఇండస్ట్రీ, గూగుల్ డేటా సెంటర్ తదితర పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. దీనికితోడు ఈ 18 నెలల కాలంలో బీపీసీఎల్ లాంటి కేంద్ర ప్రభుత్వ దిగ్గజ సంస్థలు తోడుకావడంతో రాష్ట్రంలో పెట్టుబడుల్లో విజన్ ఏ 2047 అధ్యాయం మొదలయ్యిందనే అంచనాకు అంతా వచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ దేశాలకు వెళ్లి, ప్రపంచ వేదికలపై నిలబడి తమ రాష్ట్రంలో ఉన్న అపారమైన అవకాశాలను, సానుకూల విధానాలను, స్థిరమైన పాలనను, నైపుణ్యం కలిగిన మానవ వనరులను, నూతన సాంకేతిక విధానాలను 'బ్రాండింగ్' చేస్తున్నారు. పెట్టుబడులను ఆకర్షించే ఈ ప్రక్రియలో రాష్ట్ర నాయకత్వం చేస్తున్న కృషి అసాధారణమైనది. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు కేవలం రాష్ట్రంలో కూర్చుని సదస్సులు నిర్వహించడానికే పరిమితమవకుండా, స్వయంగా విదేశాలకు వెళ్లి పెట్టుబడులకు స్వాగతం పలుకుతున్నారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టుబడులను ఆకర్షించేలా విదేశాల్లో పర్యటిస్తూ చేస్తున్న కృషి అద్భుతంగా ఉందని ప్రజలు కొనియాడుతున్నారు. ఆయనే ఒక స్టార్ క్యాంపెయినర్‌గా ముందుండి పలు దేశాల్లో పర్యటిస్తూ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలా వచ్చేలా కృషి చేస్తున్నారు.ఇదే బాటలో యువ నాయకులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అరబ్ దేశాల్లో పర్యటించి ఎంతోమంది నేతలను కలిసి విశాఖ పెట్టుబడుల సదస్సుకు పెట్టుబడిదారులను ఆహ్వానించారు. పెట్టుబడుల సదస్సు అనేది ఒక రాష్ట్రం తనకున్న పారిశ్రామిక సామర్థ్యాన్ని, సహజ వనరులను, విధానపరమైన సరళతను ప్రపంచానికి ప్రదర్శించే ఒక వేదిక. ఈ సదస్సు ద్వారా రాష్ట్రం అనేక ప్రయోజనాలను పొందుతుంది. ఈ సదస్సుల అంతిమ లక్ష్యం ఎప్పుడూ ఒక్కటే - రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో బహుముఖంగా అభివృద్ధి చేయటం.పెట్టుబడులు ఊరికే రావు. ఒక నాయకుడి దూరదృష్టి, సమయపాలన, పాలనా అనుభవం, జాతీయ అంతర్జాతీయ నాయకులతో ఉన్న సన్నిహిత సంబంధాలతో రాష్ట్రంలో సుస్థిర విధానాలు ఏర్పడతాయి. వాటి ఆధారంగా ఆయా రాష్ట్రాల్లో పెట్టుబడులు రావడానికి అవకాశాలు ఉంటాయి. దానికితోడు ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల దీర్ఘకాలికంగా స్థిరమైన, పారదర్శకమైన పారిశ్రామిక విధానాలు అమలు అవుతాయి. ప్రభుత్వ పనితీరు ఎలా ఉందన్నది 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ద్వారా ఆచరణలో చూపిస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచింది. ఇది రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలకు, తీసుకుంటున్న చర్యలకు నిదర్శనం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పనితీరుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఒక మోడల్‌గా నిలుస్తుంది.ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల అంతంత మాత్రంగా ఉన్న రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తోంది. పారిశ్రామిక కార్యకలాపాల పెరుగుదలతో రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతున్నది. ఇది సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇతోధికంగా తోడ్పడుతున్నది. ముఖ్యంగా ఇప్పుడిప్పుడే ఆర్థికంగా కుదుటపడుతున్న రాష్ట్ర ఆదాయ పరిస్థితికి ఉపకరిస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కుదుట పడితే ప్రభుత్వానికి అప్పులు చేసే తిప్పలు తప్పి అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టే వీలు ఏర్పడుతుంది.ఇప్పటికే కుదిరిన ఎంఓయూలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, నిర్ణీత గడువులోగా అవి వాస్తవరూపం దాల్చేలా పర్యవేక్షణా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి బలోపేతం చేస్తున్నారు. అందులో భాగంగా ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ఇండస్ట్రీ, గూగుల్ డేటా సెంటర్‌కు ఈ నెలలోనే శంకుస్థాపన చేయడం బలాన్నిస్తోంది.పెట్టుబడుల ఆకర్షణలో కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, వాటిని అధిగమించడం రాష్ట్రాభివృద్ధికి కీలకం. భూసేకరణ సమస్యలు, అనుమతుల జాప్యం, ప్రభుత్వ అధికారుల నుంచి పారిశ్రామికవేత్తలకు సరైన సహకారం లభించకపోవడం వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం పరిష్కరిస్తున్నది. ప్రభుత్వం, అధికారులు, పారిశ్రామికవేత్తలు, కార్మికులు ఒకే జట్టుగా పని చేసినప్పుడు మాత్రమే 'రాష్ట్రాభివృద్ధి' అనే ఏకైక ఎజెండా సాకారమవుతుంది.రాష్ట్ర ఆర్థిక పురోగతికి పెట్టుబడుల సదస్సు ఒక ముఖ్యమైన అవకాశం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, రాష్ట్రాభివృద్ధి ఏకైక ఎజెండాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా, ప్రతి రాష్ట్రం కూడా సుసంపన్నమైన భారత భవిష్యత్తును నిర్మించగలుగుతుంది. పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థకు ఊపిరితిత్తుల్లాంటివి. వాటిని ఆహ్వానించి, పోషించి, రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే శక్తి ప్రభుత్వాలకు ఉంటుంది.

## విశాఖ అభివృద్ధికి నేవీ సహకరించాలి

**మొదటిపేజీ తరువాయి** – రక్షణ రంగంలో సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇద్దరూ చర్చించారు. స్వదేశీ నౌకా నిర్మాణం, సాంకేతికత అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నేవీ నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన గురించి కూడా ప్రస్తావనకు వచ్చింది.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "విశాఖ నగరం భవిష్యత్తులో అనేక అవకాశాలకు, ప్రతిష్ఠాత్మక సంస్థలకు కేంద్రంగా మారబోతోంది. ఇది ఫ్యూచర్ సిటీగా రూపుదిద్దుకుంటోంది. ఈ ప్రయాణంలో రాష్ట్ర ప్రభుత్వం, నౌకాదళం కలిసి పనిచేయాలి" అని అన్నారు. విశాఖను కేవలం నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగానే కాకుండా, అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూడా ప్రణాళికలు అమలు చేస్తున్నామని, దీనికి తూర్పు నౌకాదళం సహకారం అందించాలని కోరారు."నేవీ అంటే కేవలం యుద్ధ శక్తి మాత్రమే కాదు. వారి విజ్ఞానాన్ని, నైపుణ్యాలను ప్రజలకు, ముఖ్యంగా యువతకు చేరువ చేయాలి. నేవీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన పెరిగి, స్ఫూర్తి పొందుతారు" అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఏపీ యువత రక్షణ రంగంలో చేరేందుకు చూపిస్తున్న ఆసక్తి సంతోషాన్ని కలిగిస్తోందని ఆయన అన్నారు. నౌకాదళం చేపట్టే వివిధ ప్రాజెక్టులు, ఇతర కార్యకలాపాలకు అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు సీఎం హామీ ఇచ్చారు.

## నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలను లాభాల్లోకి తెస్తాం

**మొదటిపేజీ తరువాయి** – నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలకు రూట్‌లు పెంచే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని అన్నారు.నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆరాంఘర్ బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని అన్నారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

## నేడు ఉదయం 8 గంటల నుంచి జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు




**మొదటిపేజీ తరువాయి** – జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని రిటర్నింగ్ ఆఫీసర్ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 11న ముగిసింది. రేపు (నవంబరు 14) ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్వో కర్ణన్ మీడియా సమావేశం నిర్వహించారు.ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన అన్నారు. రేపు ఉదయం పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లను లెక్కిస్తామని వెల్లడించారు. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేస్తామని ఆర్వో కర్ణన్ తెలియజేశారు. కౌంటింగ్ కోసం మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఫలితాలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని, మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామని అన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అనుమతి ఉన్న వారు లెక్కింపు కేంద్రాల వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పెట్టుబడులకు ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదు

**మొదటిపేజీ తరువాయి** – సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పనలో కూడా ఏపీ ముందుందని అలానే గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా పెట్టుబడులు రానున్నాయని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ముందుకెళు_న్నామని అన్నారు. రాష్ట్రంలో పోర్టులతో పాటు రైల్వే అనుసంధానానికి ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. ఏపీలో నైపుణ్యం ఉన్న యువత అందుబాటులో ఉన్నారని కొత్త ఆలోచనలతో వినూత్న ఆవిష్కరణలు చేయడంతో వారు ముందున్నారని అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టండి అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండదని 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేసి త్వరితగతిన ఉత్పత్తికి ప్రోత్సాహం అందిస్తున్నాని సీఎం చంద్రబాబు తెలిపారు."గతంలో మీరు సులభతర వాణిజ్యం గురించి విని ఉంటారు. మేము ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ముందుకెళ్తున్నాం. మీరు భారత్, ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా పెట్టుబడి పెట్టాలని నిర్ణయం తీసుకున్నాక ఆ ప్రాజెక్టు మాదిగా భావిస్తాం. అన్ని




అనుమతులు వెంటనే యుద్ధప్రాతిపదికన ఇస్తాం. అందరికన్నా మెరుగ్గా మేము రాయితీలు ఇస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మాకు ఎవరూ సరిరారు. మీరు అప్లికేషన్ పెట్టిన వెంటనే అనుమతులు ఇవ్వడంతోపాటు తర్వాత ఎస్కార్ట్ ఆఫీసర్‌ను పెట్టి ఫాలోఅప్ చేసి పరిశ్రమలు ఏర్పాటు చేసే వరకు సహకరిస్తాం. భారతదేశంలో అవకాశాలకు కొదవలేదు. ఆ అవకాశాల్ని ఆంధ్రప్రదేశ్‌తోనే ప్రారంభించండి. పెట్టుబడులతో భారతదేశంలోకి ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వేలా పనిచేస్తుంది.160 గిగావాట్ల విద్యుదుత్పత్తికి ప్రయత్నం: గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్ష్యానికి అనుగుణంగా 160 గిగావాట్ల విద్యుదుత్పత్తికి ప్రయత్నిస్తున్నామని ఇంక సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో బలంగా ఉన్నామని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాల పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని అలానే డ్రోన్లను పెద్దఎత్తున వినియోగంలోకి తెస్తున్నామని వెల్లడించారు. డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేయాలని నిర్ణయించామని ఇంక స్పేస్ సిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రవాణా రంగంలో పెద్దఎత్తున పోర్టులు నిర్మిస్తున్నామని అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కల్యాణి, పలు కంపెనీల ఛైర్మన్లు, సీఈవోలు, సీఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

**మొదటిపేజీ తరువాయి** – విశాఖపట్నంలో సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఒకరోజు ముందే ఐటీ పండుగ వచ్చింది. సమ్మిట్‌లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన మంత్రి నారా లోకేశ్ గురువారం ఒకేరోజు 5 కంపెనీలకు భూమిపూజ చేశారు. పారిశ్రామికవేత్తలతో పాటు విశాఖ ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.3,800 కోట్లతో ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 30 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కంపెనీల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి లోకేశ్‌కు నగర ప్రజలు నీరాజనాలు పట్టారు.భారత్‌లో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖ గూగుల్ ఏఐ హబ్ ప్రకటన తర్వాత నగరానికి ఐటీ కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోగా, తాజాగా సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కె.రహేజా, కపిల్ గ్రూప్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సెయిల్స్ సాఫ్ట్‌వేర్‌కు శంకుస్థాపన**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో సెయిల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ అడ్వాన్స్ సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్ అండ్ ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. మంత్రితోపాటు ఈ కార్యక్రమానికి హాజరైన సంస్థ ఎండీ %ఽ% సీఈవో కిరణ్ మాట్లాడుతూ... విశాఖలో రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌పై దృష్టి సారించనున్నట్లు ఆయన చెప్పారు.

**ఐస్పేస్ సాఫ్ట్‌వేర్‌కు భూమిపూజ**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ యూనిట్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు హాజరైన సంస్థ సీఈఓ రమేశ్ మాట్లాడుతూ... విశాఖలో తమ సంస్థ మూడు దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను తాము విశాఖ యూనిట్ ద్వారా చేపడతామని తెలిపారు.

**ఫీనోమ్ డెవలప్ మెంట్ సెంటర్‌కు భూమిపూజ**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. లోకేశ్‌తోపాటు కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ కో-ఫౌండర్ హరి బైర్రెడ్డి మాట్లాడుతూ... విశాఖ యూనిట్‌పై రెండు దశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2,500 మంది ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. తాము అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఏఐ రీసెర్చ్, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్‌పై దృష్టిసారిస్తామని తెలిపారు.

**రహేజా మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు శంకుస్థాపన**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.3లో రహేజా సంస్థ ఐటీ స్పేస్/కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. మంత్రి వెంట కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రెసిడెంట్ రవి సి.రహేజా మాట్లాడుతూ... విశాఖలో రూ.2,172 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఐటీ కంపెనీలు, డాటా సెంటర్లు, జీసీసీ కంపెనీలకు అవసరమైన ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

**వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు భూమిపూజ :** విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ అనుబంధ సంస్థ బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. మంత్రి లోకేశ్ వెంట కార్యక్రమంలో పాల్గొన్న కపిల్ గ్రూప్ ఛైర్మన్ వామనరావు మాట్లాడుతూ... విశాఖలో రెండు విడతలుగా రూ.1,250 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఐటీ/ఐటీఈఎస్ ఆఫీసు స్పేస్, కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ తోపాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవ్యాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే

**మొదటిపేజీ తరువాయి** – ఆయన గుర్తుచేశారు. అందుకే భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్‌ను ముఖద్వారంగా చూడాలని ఆయన పారిశ్రామి కవేత్తలను ఆహ్వానించారు.మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, అత్యున్నత జీవన ప్రమాణాలతో హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ ప్రాధాన్యత అని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న పలు కీలక ప్రాజెక్టుల గురించి ఆయన ప్రస్తావించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించతలపెట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' దేశంలోనే ఒక నూతన నగరంగా నిలుస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవనం పూర్తయితే లండన్, దుబాయ్, టోక్యో నగరాల తరహాలో హైదరాబాద్‌లో నైట్ ఎకానమీ కొత్త రూపు సంతరించుకుంటుందని తెలిపారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులతో పాటు 'చైనా ప్లస్ వన్' మోడల్‌కు ప్రపంచవ్యాప్త సమాధానం తెలంగాణనే అవుతుందని సీఎం ధీమా




వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని ఆసక్తికరమైన ప్రతిపాదనలు చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రఖ్యాత ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే, గ్లోబల్ సౌత్ దేశాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. అదేవిధంగా, హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే సంప్రదాయాన్ని మార్చి, గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి గ్లోబల్ కంపెనీల పేర్లను పెడతామని ఆయన చేసిన ప్రకటన సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగానికి, ఆయన ఆవిష్కరించిన విజన్‌కు అంతర్జాతీయ వ్యాపార వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. టెక్ దిగ్గజం, సిస్కో మాజీ సీఈఓ జాన్ చాంబర్స్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ చాలా సాహసోపేతంగా, స్పష్టంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు ఎంతో ప్రేరణ కలిగించాయి" అని ప్రశంసించారు. సీఎం ఆహ్వానం మేరకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ సమ్మిట్‌కు అత్యధిక సభ్యులతో హాజరవుతామని, తెలంగాణ విజన్‌ను దగ్గరగా చూసేందుకు ఆసక్తిగా ఉన్నామని అధ్యక్షుడు డా. ముఖేష్ ఆఘి తెలిపారు.

## తెలంగాణలో 'బాల భరోసా'

**మొదటిపేజీ తరువాయి** –

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలోని ఐదేళ్లలోపు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా 'బాల భరోసా' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుడుతోంది. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్నారులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు.రాష్ట్రంలోని చిన్నారుల ఆరోగ్య స్థితిగతులపై ఇటీవల అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సుమారు 8 లక్షల మంది చిన్నారులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తేలింది. వీరిలో కొందరు రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడుతుండగా, మరికొందరు వినికిడి, దృష్టి లోపాలు, వయసుకు తగిన ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇలా గుర్తించిన చిన్నారులందరికీ అండగా నిలిచేందుకే ప్రభుత్వం 'బాల భరోసా' పథకాన్ని రూపొందించింది.ఈ పథకం కింద వైకల్యంతో బాధపడే చిన్నారులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. వినికిడి లోపం ఉన్నవారికి అవసరమైన పరికరాలను అందిస్తారు. దీంతో పాటు ఇతర వైద్య సేవలను కూడా పూర్తిగా ఉచితంగా కల్పిస్తారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా ఈ పథకాన్ని పర్యవేక్షించనున్నాయి.'బాల భరోసా' పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం దీనిని ఆరోగ్యశ్రీకి అనుసంధానించాలని నిర్ణయించింది. ఒకవేళ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులుంటే, వాటి చికిత్స ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమాన్ని (ఆర్‌బీఎస్‌కే) కూడా ఈ పథకంలో విలీనం చేయనున్నారు.ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు తెలంగాణ సర్కార్ ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా ప్రతి చిన్నారి వైద్య చరిత్ర, వారికి అందిస్తున్న చికిత్స, దాని పురోగతిని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తారు. ఈ బృహత్తర పథకం విజయవంతమైతే, రాష్ట్రంలోని లక్షలాది మంది చిన్నారులకు చిన్న వయసులోనే మెరుగైన వైద్యం అంది, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బలమైన పునాది పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు



**మొదటిపేజీ తరువాయి** – జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుంది" అని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, అయితే విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు.ఉగ్రవాద ఘటనల్లో డాక్టర్లు వంటి చదువుకున్న వారు పట్టుబడటంపై అడిగిన ప్రశ్నకు ఒమర్ బదులిస్తూ, "గతంలో మనం యూనివర్సిటీ ప్రొఫెసర్లను ఇలాంటి కేసుల్లో చూడలేదా? చదువుకున్న వారు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు వారు కూడా పాల్గొంటున్నారు" అని అన్నారు. అదే సమయంలో, ఈ ఘటనలో భద్రతా వైఫల్యం జరిగిందని ఒమర్ అబ్దుల్లా పరోక్షంగా ఆరోపించారు. "ఈ పేలుడుతో సంబంధం ఉన్న ఓ డాక్టర్‌ను గతంలో ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిసింది. ఆ తర్వాత అతనిపై ఎలాంటి విచారణ జరిపారనే విషయం నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అతనిపై ప్రాసిక్యూషన్ ఎందుకు చేపట్టలేదు" అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరిస్తున్నామని, ఇకముందు కూడా సహకరిస్తామని ఆయన

# మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

**ఇటీవల నాగార్జున కుటుంబానికి క్షమాపణ చెప్పిన కొండా సురేఖ**

**కొండా సురేఖ క్షమాపణతో కేసు ఉపసంహరించుకున్న నాగార్జున**

రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున ఉపసంహరించుకున్నారు. అక్కినేని నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ బుధవారం ఎక్స్‌లో పోస్టు చేసిన విషయం తెలిసిందే. అందులో నాగార్జున కుటుంబానికి కొండా సురేఖ క్షమాపణ చెప్పారు.

***నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నాను :*** అక్కినేని నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదని కొండా సురేఖ తెలిపారు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని తన ఉద్దేశం కాదని చెప్పారు. అక్కినేని నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నానని అన్నారు. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నాని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం కేసును ఉపసంహరించుకుంటున్నట్టు అక్కినేని నాగార్జున తెలిపారు.



***కొండా సురేఖ ఏం వ్యాఖ్యలు చేశారంటే :*** 2024 సంవత్సరం అక్టోబరు 2 హైదరాబాద్‌లోని లంగర్‌హౌస్‌లో కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ మంత్రిగా ఉన్న టైంలో అనేక మంది సినిమా హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. నాగ చైతన్య-సమంత విడిపోవడానికి కారణం కేటీఆర్ కారణమని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా అందరినీ ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. హీరోయిన్స్ తొందరగా వివాహాలు చేసుకుని, సినిమాలు విడిచి వెళ్లిపోవడానికి కేటీఆర్‌నే కారణమని వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై స్పందించిన సినీ నటి సమంత అప్పుడే ఎక్స్ వేదికగా స్పందించి తన విడాకులు వ్యక్తిగత విషయమని వివరించారు. ఈ మాటలపై సమంతకి కొండా సురేఖ క్షమాణలు కూడా చెప్పారు.

***మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం దావా :*** ఆ తరువాత తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై అక్కినేని నాగార్జున గతంలో నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. కొండా సురేఖపై క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. ఆమె తమ ఫ్యామిలీ ప్రతిష్ఠ, గౌరవాన్ని దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అక్కినేని నాగార్జున గతంలో ఫైల్ చేసిన పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు మంత్రికి నోటీసులు జారీ చేసింది. తాజాగా నాగార్జున, ఆయన కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై కొండా సురేఖ ఉపసహరించుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఇవాళ నాగార్జున పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ వివాదానికి తెరపడినట్లేనని అంతా భావిస్తున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 14-11 - 2025

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**ముధోల్:13నవంబర్(తెలంగాణ సేన న్యూస్):** బైంసా పట్టణంలోని అపెక్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండల కేంద్రంలోని నూర్ పాలీ క్లినిక్ లో చేపట్టిన ఉచిత వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు సనోబర్ రహమాన్, చిన్నపిల్లల వైద్య నిపుణులు జీషాన్ లు రోగులకు వైద్య పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. గర్భిణులకు వైద్య పరీక్షలను నిర్వహించడంతోపాటు అపెక్స్ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ ప్రత్యేక శ్రద్ధ ఉంటుందన్నారు. బిపి షుగర్, దీర్ఘకాలికంగా ఉన్న రోగులకు పరీక్షలను చేసి మందులను పంపిణీ చేశారు. చిన్నపిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100మంది రోగులకు ఉచిత పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మైనోద్దీన్ సిద్ధికి, మండల గ్రామీణ వైద్యుల అధ్యక్షులు చాతదుర్గ ప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షఫీవుల్లాఖాన్ లు పాల్గొన్నారు

## ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కు ఘన సన్మానం



బిజెపి సీనియర్ నాయకుడు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ జన్మదినం సందర్భంగా వారిని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, జగదేవపూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కొట్టాల మల్లేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనంద్ గౌడ్ నిండు నూరేళ్లు ఆనందంగా సంతోషంగా ఉండాలని బిజెపి పార్టీ అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఆనంద్ గౌడ్ వారికి వారి కుటుంబానికి దేవదేవల్ల అనుగ్రహం ఉండాలని కోరారు

## జిల్లా యువజనోత్సవాల్లో రభింద్ర విద్యార్థుల ప్రతిభ






**ముధోల్:13నవంబర్(తెలంగాణ సేన న్యూస్):** నిర్మల్ జిల్లాలో జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో ముధోల్ రభింద్ర హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచిన ట్లు ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ తెలిపారు. జిల్లాస్థాయి 2025 యువజనోత్సవాలు భాగంగా వైజ్ఞానిక ప్రదర్శన యువజన సాంస్కృతి పోటీల్లో విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు. వాయిస్ కంట్రోల్ రోబోట్ ను రూపొందించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యార్థులు చేసిన అద్భుతమైన ప్రదర్శనను తిలకించి,విద్యార్థులలో దాగివున్న ప్రతిభను బయటకు వెలికి తీసేందుకు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు మరియు బహుమతి అందుకోవడంతో పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్, చైర్మన్, పోతన్న యాదవ్ , భీం రావు దేశాయ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## కడెంలో ప్రైవేట్ క్లినిక్ సీజ్



**కడెం:నవంబర్ 13:తెలంగాణ సేన న్యూస్:** నిర్మల్ జిల్లా: కడెం మండల కేంద్రంలో ఒక ప్రైవేట్ క్లినిక్‌పై జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్%-%2010 నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలడంతో, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేందర్ ఆ క్లినిక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"ఆర్ఎంపీ వైద్యులు యాంటీబయోటిక్స్, ఇంజక్షన్లు,సెలైన్ బాటిల్స్ వాడకూడదు.నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇకపై కఠిన చర్యలు తీసుకుంటాం"అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్,డిపిఓ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరమర్శ తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్



మిడ్జిల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్. పద్మమల్లయ్య గారి తల్లి దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి డా లక్ష్మారెడ్డి గారు పాల్గొని పూలమాలలు అర్పించి నివాళు లర్పించారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు సభ్యులు మాజీ జిల్లా వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య. మాజీ ఎంపీపీ సుదర్శన్. బాలకృష్ణ. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మావోయిస్టులను కోర్టులో హాజరు పర్చాలి

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** చతిస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మద్దెడ్ తార్లగూడ అటవీ ప్రాంతంలో పోలీసులు కాల్పులు జరిపి పది మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం వచ్చిందని అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి నారాయణ రావులు తెలిపారు.దాంట్లో ఏరియా కమిటీ సభ్యులు మున్న, గాయాలతో పట్టుబట్టినట్లు తెలుస్తోందనీ తెలిపారు. వెంటనే అదుపులోకి తీసుకున్న వీరిని కోర్టులో హాజరు పర్చాలని గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కమిటీగా డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.పట్టు బడిన వారిని ఎన్ కౌంటర్ చేసే ప్రమాదం ఉన్నది అది కాక ఇప్పటికే ఇరవైరెండు నెలలుగా కొనసాగిస్తున్న ఆపరేషన్ కాగర్ లో 80 ఎన్కౌంటర్ లలో 700 వరకు హత్యలు జరిగాయి. మధ్య భారతంలో ప్రాథమిక హక్కు ఐన జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడింది కాబట్టి వారి ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని వెల్లడించారు.

## మహిళ ప్రాణాన్ని కాపాడిన డయల్ 100



**ముధోల్:13నవంబర్(తెలంగాణ సేన న్యూస్:** డయల్ 100 కు కాల్ చేయడం తో ముధోల్ పోలీస్ నారిశక్తి బృందం సమయ స్ఫూర్తితో స్పందించి ఆత్మహత్యకు యత్నించిన మహిళ ప్రాణాల్ని కాపాడారు. వివరాల్లోకెళ్తే ముధోల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ కుటుంబ సమస్యలతో బాధపడుతూ గ్రామ శివారులోని చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఈ సమాచారం డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న ముధోల్ పోలిస్ నారిశక్తి బృందం సమయస్ఫూర్తితో స్పందించి తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని ఆ మహిళను రక్షించారు. ముధోల్ పోలిస్ స్టేషన్ లో ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈసందర్భంగా ఎస్పీ జానకి షర్మిల గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడార. మహిళలు ఎలాంటి సమస్యలు వచ్చినప్పుడు తక్షణ సహాయం కోసం డయల్ 100 కు ఫోన్ చేయాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల రక్షణగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సిస్ పర్యవేక్షణలో నారిశక్తి బృందం వెంటనే స్పందించి మహిళ ప్రాణాలను కాపాడడంతో ఎస్పీ నారిశక్తి బృందాన్ని అభినందించారు.

## ఆధునిక యుగంలో కొరవడుతున్న స్నేహ బంధాలు





**స్నేహం ఒక మధురం:** కానీ మధురజ్ఞాపకంగా మిగిలిపోయే పరిస్థితులు దాపురించాయి నేటి ఆధునిక యుగంలో, నాటి స్నేహాలు మనస్సును మాత్రమే చూసేవి, స్థాయి, హోదాలు కనిపించేవి కాదు. పెద్ద తప్పు జరిగినా మనస్సులో దాచుకునేవాళ్ళు, ఎక్కడ కలిసినా మనసుపోర్తిగా బావాలు పంచుకునేవాళ్ళు, తప్పు చేస్తే గురువులా హితబోధ చేసేవాళ్ళు, సన్మార్గంలో మారడానికి చేయుత నిచ్చేవాళ్ళు, పొరపాట్లు జరిగినా సర్దుకుపోయేవాళ్లు. నేటి ఆధునిక సమాజంలో స్నేహం అంటేనే ఒక వ్యాపారం, ఆస్తులు, అంతస్తులు, హోదాలు చూసి స్నేహం చేసే స్నేహబంధాలు అడుగడుగునా కనిపిస్తాయి. చిన్న పొరపాటు జరిగినా భూతధంలో చూసి పెద్దదిగా అనిపించేలా ప్రవర్తిస్తున్నారు, కలసినప్పుడు నవ్వుతూ మాట్లాడుతూ, పక్కకి వెళ్లిపోయిన క్షణమే తప్పుడు ప్రచారం చేసే స్థాయిలో స్నేహాలు ఉన్నాయి. స్నేహితుల కొరత ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు స్నేహితుల కొరత ఏర్పడింది. 1960 ప్రాంతంలో ఒక్కక్కరికి 100 మంది స్నేహితులు ఉండేవారట. 1990 లలో ఒక్కొక్కరికి 5 గురు స్నేహితులు ఉండేవారు. ఇప్పుడు ఒక్కరు ఉండటం కూడా గగనమే. దేశంలో 12% జనాభాకు స్నేహితులు లేరని ఒక సర్వేలో తేలింది. నేటి పరిస్థితులలో స్నేహం అంటే ఏమిటి ? ఎక్కడ ఉంటుంది, ఎలా ఉంటుంది అనే ప్రశ్నలు ఉద్భవించి స్థాయిలో ఉంది. కనుమరుగైపోయిన స్నేహ బంధాలు. బాల్యం నుంచే పిల్లలకు స్నేహం విలువ తెలియజేస్తే వాళ్లలో మంచి ఆలోచనలు రేకెత్తుతాయి, సన్మార్గంలో వెళ్ళడానికి అవకాశం ఉంటుంది, స్వచ్ఛమైన స్నేహాలను అనుభవిస్తూ స్నేహాలను దృఢం చేసుకుకుంటారు. స్నేహితులతో ముఖాముఖి గడిపే సమయం గతంలో 1 గంట ఉంటే ప్రస్తుతం 05 నిమిషాలకి పడిపోయింది. అది కూడా గగనమే, కలసిన ముబావకంగా మాట్లాడడమే తప్ప, మనస్సు విప్పి మాట్లాడే సందర్భాలు లేవు, మంచి స్నేహితులు లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి వారు. స్నేహితులు లేనివారు రోజుకు 20 సిగరెట్లు తాగినంత స్ట్రెస్ అనుభవిస్తారట. మంచి స్నేహితులు ఉన్నవారిలో రక్తపోటు, గుండె వ్యాధులు తక్కువని పరిశోధనలు తెలుపుతున్నాయి. స్నేహితులు తోడుగా ఉన్నవారు ఆహ్లాదంగా ఉంటారు, వ్యాయామం, క్రీడలు, ఇతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. వారి సాంగత్యంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కానీ స్నేహితులు ఊరికినే ఏర్పడరు. స్నేహానికి సమయం పెద్ద పెట్టుబడి, కనీస పరిచయం ఏర్పడాలంటే గంటలు కలసి గడపాలి, ఒక మాదిరి స్నేహం ఏర్పడాలంటే రోజులు పట్టొచ్చు, గట్టి స్నేహం ఏర్పడాలంటే రెండు సంవత్సరాలు అయినా పడుతుంది, ఎవ్వరి వద్దనైనా ఇంత సమయం ఉందా ఇప్పుడు. ఒక సారి మంచి స్నేహం ఏర్పడ్డాక దానిని నిలుపుకోవాలంటే రోజూ కొంత సమయం కేటాయించాలి. ఇక పని చేసే ప్రాంతంలో స్నేహం అనుకునేది చాలా వరకు ఉపరితల ముచ్చటే. ఇక సోషల్ మీడియా ఫేస్ బుక్ వాట్సాప్ స్నేహాలు జోరుగా ఉంటాయి, కానీ నిలుపుకోవడం కష్టమే, పబ్బులు, బార్, రెస్టారెంట్ స్నేహాలు మత్తు ఉన్నంత వరకే స్నేహం జోరుగా కనిపిస్తుంది, మత్తు దిగిందా మొత్తం జీరోనే, మనిషిలో ఆశ పెరిగి అత్యాశగా మారినరోజే నిజమైన స్నేహానికి సమాధి అవుతుంది, కాలానుగుణంగా మొత్తం మీద స్నేహానుభంధాలు తగ్గిపోతున్నాయి. అనేక కారణాలు ఉన్నప్పటికీ " సమయం లేదు మిత్రమా" అనేదే అతి పెద్ద కారణం మైతే, వాళ్ళ జీవితాలలో దగ్గరగా ఉండకపోవడం కూడా ఒక కారణం. నిజమైన స్నేహాలను పెంపొందించండి, అది మీ భవిష్యత్తు తరాలకు వారధి అవుతుంది.

**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్ %ద% ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్.**
**9393613555,**
**9493613555.**

## ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు







**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు గిరిజన నాయకుడు బిర్సా ముండా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిధిగా ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు సువర్ణపాక జగ్గారావు మాట్లాడుతూ బిర్సా ముండా 1875 నవంబర్ 15న ప్రస్తుత జర?ండ్ రాష్ట్రం, రాంచి దగ్గరలోని ఉలిహటు గ్రామంలో సుగుణ ముండా, కార్మిహాత్తులకు జన్మించారు. అయన బాల్యంలో మిషనరీల ఉపన్యాసాలు చేసేవారు. 22 ఏళ్ల వయస్సులోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించినారు. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయారు. 1899 - 1900 చోటనాగ్ పూర్ పీఠభూమిలో జరిగిన ముండా తిరుగుబాటుకు అయన నాయకత్వం వహించారు. 19వ చివరిలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా "ఉల్గులాన్ " అనే ఉద్యమానికి నాయకత్వం వహించారు. బిర్సా ముండా తన గిరిజన సంఘాన్ని ఐక్యపరచి బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడరని ఆదివాసీ ఉదగ్యోగుల సంఘం నాయకులు సువర్ణపాక జగ్గారావు అన్నారు. ఈ కార్యక్రమంలో పిసా మొబైలజారు సువర్ణపాక నర్సయ్య బాబీ, గ్రామకార్యదర్శి పూనెం శ్రవణ్, గ్రామపంచాయతీ కారోబార్ బొల్లెపల్లి నాగేశ్వరావు, గ్రామపెద్ద మనుషులు సువర్ణపాక లక్ష్మీనర్సు, పులుసం శివకుమార్, తుర్స నిలమయ్య, సువర్ణపాక మహేందర్, మనోహర్, మద్దెల సమ్మయ్య, సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## """"ఆఖరి ఆరంభం""""



కొట్టి నన్ను బండిపై
కట్టగట్టావన్నది నీ భ్రమ
కట్టి నిను నాపై కాటికి
నాల్గు భుజాలు నెట్టుకెళ్ళడానికనేది వాస్తవం
నన్ను పడగొట్టి పెద్ద
పరిశ్రమలు నిలబెట్టావన్నది
నీ భ్రమ
పేర్చి పడుకోబెట్టి నిను నాపై తగలెట్టుకోడానికన్నది వాస్తవం
నన్ను తరిగించి నీ ఇంట కాసులు పెరిగించావన్నది నీ భ్రమ
మంచు కొండలు కరిగించి
ప్రళయంలో ప్రపంచాన్ని ముంచేయడానికన్నది వాస్తవం
నా తలను తొక్కి స్థిరాస్తి ధరలు కొండెక్కిన వ్యాపారమన్నది నీ భ్రమ
నీ తలకు తగిలించే శ్వాసల సీసాల నల్లబజారుకు నాంది అన్నది వాస్తవం
నన్ను నిలువునా చీల్చిన శబ్దం నా చావు కేకల రాగాలన్నది నీ భ్రమ
మేఘాలు మొఖం చాటేస్తే నీటి ఎద్దడికి భూమి పగిలిన శోక శబ్దాలన్నది వాస్తవం
నా మొదల్లో నువ్వు పెట్టిన గొడ్డలి నా ఆఖరి శ్వాసకు ప్రారంభమని నీ భ్రమ
నీ ఆఖరి శ్వాస అంతానికిదే ఆర్భాటాల ఆరంభమనేది వాస్తవం

నేపా సంతోష్ అచ్యుత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత.

## నిత్యం సేవకులు దేవోజు తిరుమల సదానందం.

దోమల నివారణకై డ్రైనేజీ కాలువలో బ్లీచింగ్ పౌడర్ మరియు ఫాగింగ్ కొట్టించండీ అని పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసిన..

మున్సిపల్ అధికారులు మాత్రం పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు..

ఈ సందర్భంగా 1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన:** నర్సంపేట మున్సిపాలిటీ పరిధి 1వ వార్డులోని పలు గల్లీలో మిషన్ భగీరథ వాటర్ పైప్లైన్ లీకేజ్ కావడంతో..ఇళ్లలోకి మంచి నీళ్లు రావట్లేదు అని మా దృష్టికీ వార్డు ప్రజలు తీసుకురావడంతో.. మున్సిపల్ అధికారులకు పలుమార్లు విషయాని తెలియచేయడంతో.. .శిరంశేటి నగేష్ ,దంచనాదుల రాజు ,కొల్లాపురం సాంబయ్య ,గట్ల సందీప్ ,కాసుల విజయ ,MCPI కాలనీ లో సరోజన వారి ఇంటి ముందు లీకేజీల మర్మతులు చేయించడం జరిగిందని అన్నారు.. గత నెల రోజుల కింద వార్డుల్లో ఎక్కడ చెత్త అక్కడే ఉంది డ్రైనేజీలు సరిగా తీయడం లేదు %ద% రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలు పెరిగి.. గల్లీలో ఇక్కడే ఉంది అని పేపర్ ప్రకటనలు ఇవ్వగా.. పేపర్ ప్రకటనలు ఇచ్చిన మరసటి రోజు అక్కడక్కడ డ్రైనేజీలు తీసి మురికి డ్రైనేజ్ కాలువ పక్కనే వేసి వెళ్ళినారు.. తీసిన ఊరికి చెత్త ఎత్తుకొని పోకపోవడంతో..మళ్ళీ డ్రైనేజీ చెత్త కాలువలోనే పడింది.. కావున డ్రైనేజీ కాలువ తీసి ఏం లాభం కమిషనర్ గారు చెప్పాలని...తీసిన మరుసటి రోజే చెత్తను డంపింగ్ యార్డ్ కు పంపాలని కోరారు. అదేవిధంగా డ్రైనేజీ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలని మరియు దోమల నివారణకై పాగింగ్ కొట్టించాలని మున్సిపల్ అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు.. కావున దయచేసి ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యం కొరకై వెంటనే డ్రైనేజ్ కాలవల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి మరియు దోమల నివారణకు ఫాగింగ్ కొట్టించాలని మున్సిపల్ అధికారులను మళ్లీ కోరుతున్నాను అని తెలియజేశారు.

## భారతీయుల్లో దేశభక్తి, స్ఫూర్తిని కలిగించే గేయం"వందేమాతరం "

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 13:** స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కోసం ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వందేమాతరం గేయాలపన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి , దేశభక్తి నీ రగిల్చిందన్నారు.అలాంటి గొప్పనైన వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు.150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయన్నారు.ఈనెల నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండలాల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి, వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగుతున్నట్టు చెప్పారు.కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా చేపడుతున్న వందేమాతర కార్యక్రమాలలో బిజెపి సైతం పాలుపంచుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు,కార్యకర్తలు విద్యార్థులు,యువత వివిధ సంఘ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ప్రభుకు గౌరవ డాక్టరేట్ - బిడ్డ అక్షితకు డాక్టర్ సీటు

ఘనంగా సన్మానించిన డప్పు కళాకారులు







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 13:** ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ నగరంలో సామాజిక సేవా రంగాల్లో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) కు గౌరవ డాక్టరేట్ అవార్డు, తన మొదటి కూతురు అంబాల అక్షిత 2024- 25.విద్యా సం.లో నీట్ ఫలితాలలో యం.బి.బి.ఎస్ సీట్ సాధించిన సందర్భంగా వారిద్దరికి మడిపల్లి నర్తన డప్పు కళా బృందం కళాకారులు మంగళ వారం జమ్మికుంట న్యూ జర్నలిస్ట్ కాలనీ లోనీ తన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని కష్టనష్టాలు వచ్చిన ధైర్యంగా ముందుకు వెళుతూ, కొన్ని సం.రాలుగా తనకు ఉన్న దానిలో ఆపదలో ఉన్న వారికి తోచిన సహాయం చేస్తూన్న తరుణంలో గౌరవ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు, ప్రభు సమాజ సేవకుడే కాకుండా చిత్ర కారునిగా, అంతర్జాతీయ క్రీడాకారునిగా, డప్పు కళాకారునీగా, అన్ని రంగాలలో రాణిస్తూ తమ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన ఘనత ఆయనదన్నారు.అదే విధంగా తన కూతురు అంబాల అక్షితకు యం.బి.బి.ఎస్ సీటు రావడం గర్వంగా ఉందన్నారుఈ క్రమంలో జె. సతీష్, అంబాల శ్రీరామ్, గంగారపు తిరుపతి, అంబాల రామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.


## కామ్రేడ్ శంకరన్న యాది సభను విజయవంతం చేయండి



**కొత్తగూడ తెలంగాణ సేన:** గోదావరి లోయ ఉద్యమ సారధి కామ్రేడ్ శంకరన్న యాది సభను 16 11 2025 రోజున పాకాల కొత్తగూడ మండలం గాంధీ నగరంలో శంకరన్న సహచర మిత్రబృందం నిర్ణయిస్తున్న యాది సభను విజయవంతం చేసి వారికి ఘన నివాళులు అర్పించగలరని పిలుపునిచ్చిన దూదిమెట్ల వీరస్వామి ( భీమన్న )

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..




రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ధైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు



'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

**నోటి ఆరోగ్యానికి వరం**

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

**జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం**

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

**శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి**

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

**బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం**

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**మానసిక ప్రశాంతతకు సహాయం**

ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

**జాగ్రత్తలుజి**

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

**కావలసిన పదార్థాలు:**

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

**తయారీ విధానం:**

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

**వడియాలకు ప్రిపరేషన్:**

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

**రుచి కోసం మరికొన్ని చిట్కాలు:**

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# ధర్మ పోరాట దీక్ష


## బిసి జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

## సమస్త బీసీ శ్రేణులకు బిసి జేఏసి పిలుపు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన**: వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో రాష్ట్ర బిసి జెఏసి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రహరీ గోడ ముందు ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరియు బిసి జెఏసి జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనల కార్యక్రమాలలో భాగంగా ఈనెల 13 వ తేదీ గురువారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా బిసిల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని బిసి జేఏసి నిర్ణయించడం జరిగిందని అన్నారు. కావున 13వ తేదీన నియోజకవర్గంలోని అన్ని అఖిల పక్ష రాజకీయ పార్టీలతో పాటు బీసీ జేఏసీ నేతలకు, బీసీ సంఘాలకు, కుల సంఘాలకు, విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగ సంఘాలకు ధర్మ పోరాట దీక్ష లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు, జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ నాయకులు మేరుగు శంకర్ లింగం గుండు బాబ్జీ కొలిపాక సుధాకర్, శీరంశెట్టి రాజేందర్ పెరక మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తెలంగాణసేన** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య నాయకుడు మర్యాల శ్రీనివాస్ పద్మ దంపతుల కుమార్తె అల్లుడు వివాహం జగదేవపూర్ మండలం అల్రాజుపేటలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వైభవంగా నిర్వహించారు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వారితో పాటు గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, దూబకుంట లక్ష్మణ్,ప్రభాకర్, నాగేంద్రం, మెట్ రాములు తదితరులు పాల్గొన్నారు

# వాసవి మాత ఆలయంలో ఘనంగా సహస్ర దీపాలంకరణ

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు, సామూహిక వాసవి పారాయణం



**తెలంగాణసేన** : కార్తీక మాసం పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రతిరోజు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ సహస్ర దీపాలంకరణ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఆర్యవైశ్య నాయకులు లయన్ నేతి శ్రీనివాస్ పావని తదితరుల ఆధ్వర్యంలో, సహస్ర దీపాలంకరణ, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా పురోహితులు శంకర్ పంతులు,నాచారం దేవస్థానం డైరెక్టర్ ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, అందరికీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని, కార్తీక మాసం సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రతిరోజు సహస్ర దీపాలు వెలిగించి, అమ్మవారి భజనలు నామ సంకీర్తన పారాయణం నిర్వహిస్తూ, కార్తీక మాసం పూజలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అమ్మవారి కృప కటాక్షాలు ఉంటాయని,ఈ కార్యక్రమంలో సిద్ది నవీన్,కాశీనాథ్,సిద్ది రామచంద్రం, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి ఉమేష్, సిరిపురం సత్యనారాయణ,ఉప్పల చంద్ర శేఖర్, గందె సంతోష్, ఆర్యవైశ్య నాయకులు,మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి.

# శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్

**టీటీడీకి త్వరలో ఏఐ చాట్‌బాట్**

**అమెజాన్ సంస్థ టెండర్‌కు ఆమోదం**

**13 భాషల్లో సేవలందించేలా అడుగులు**



భక్తులకు మెరుగైన సేవలు అందించడంపై తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ క్రమంలోనే కృత్రిమ మేధ చాట్‌బాట్ సేవలు సైతం ప్రవేశ పెట్టేందుకు ఇటీవల టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. అందులో భాగంగా అత్యుత్తమ చాట్‌బాట్ సేవలు అందించే సంస్థల నుంచి టెండర్లు ఆహ్వానించగా అమెజాన్ వెబ్ సర్వీసెస్, గూగుల్ క్లౌడ్ తదితర సంస్థలు పాల్గొన్నాయి.13 భాషల్లో సేవలందించేలా అడుగులు : వీటిలో ఏడబ్ల్యూఎస్ సంస్థ ఏడాదికి రూ.50 లక్షలకే సేవలు అందించేందుకు ముందుకు రావడంతో సదరు టెండర్‌ను టీటీడీ ఆమోదించింది. త్వరలోనే భక్తులకు ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో శ్రీవారి దర్శనం, సేవలు, వసతి గదులు, విరాళాలు ఇతర ముఖ్యమైన సమాచారాన్ని భక్తులు క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఫిర్యాదులు, అభిప్రాయాలనూ పంపవచ్చు.దాదాపు 13 భారతీయ భాషల్లో చాట్‌బాట్ సిద్ధమవుతోంది. స్పీచ్ టు టెక్స్ట్, టెక్స్ట్ టు స్పీచ్ సదుపాయాన్ని అందిచనున్నారు. ఈ మేరకు టీసీఎస్ సంస్థ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోందని టీటీడీ డిప్యూటీ ఐటీ జీఎం వెంకటేశ్వరనాయుడు తెలిపారు.

***తిరుపతిలో పెద్ద కాంప్లెక్స్‌లు నిర్మించే ప్రతిపాదన – ఏఐ టెక్నాలజీతో సత్వర దర్శనం***

మరోవైపు శ్రీవారి భక్తులకు మెరుగైన వసతుల కల్పనకు తిరుమల తిరుపతి దేవస్థానం పెద్దపీట వేస్తోంది. ఏఐ టెక్నాలజీతో రెండు గంటల్లోనే సాధారణ భక్తులకు దర్శనం చేయిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఇటీవల తెలిపారు. లడ్డూ, అన్నప్రసాదంలో నాణ్యత పెంచామని స్పష్టం చేశారు. శ్రీవారి సమయ నిర్దేశిత దర్శన టోకెన్లు కలిగిన భక్తులు తిరుమలలో పడుతున్న ఇక్కట్లను తొలగించేలా టీటీడీ ధర్మకర్తల మండలి ఇటీవలే కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే.తిరుపతిలో ప్రతిరోజూ దాదాపు 12 వేల నుంచి 16 వేల వరకు ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేస్తున్నారు. వీటిని పొందిన భక్తులు తిరుమలకు వచ్చాక స్థానిక ఎంబీసీ ప్రాంతంలోని ఏటీజీహెచ్ అతిథి గృహం సమీపంలోని ప్రవేశ మార్గం నుంచి క్యూలైన్‌లోకి వెళ్లాలి. ఈ ప్రాంతంలో స్థలం ఇరుగ్గా ఉండటంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని విస్తరించాలని బోర్డు నిర్ణయించింది. ఇక్కడ నూతనంగా 4 వేల మంది భక్తులు కూర్చునేలా నూతన షెడ్, క్యూలైన్ల ప్రవేశ మార్గాన్ని నిర్మించనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.అదేవిధంగా రేణిగుంట ఎయిర్‌పోర్టు పేరును శ్రీ వేంకటేశ్వర ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా మార్చే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. అని బీఆర్ నాయుడు వివరించారు. బోర్డు సభ్యుల దర్శన కోటాను గణనీయంగా తగ్గించుకుని, సామాన్యులకు పెద్ద పీట వేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో ఏ బోర్డూ చేయనన్ని మంచి నిర్ణయాలు తీసుకుంటోంది.

# ఓ వైపు పెరుగుతున్న చలి తీవ్రత,మరోవైపు భారీ వర్ష సూచన!

**పలు జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17 డిగ్రీల లోపు నమోదు**

**ఈ నెల 17, 18 తేదీల్లో భారీ వర్షాలు కురిసే**

**అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడి**



రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల లోపు నమోదు అవుతున్నాయి. అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, నంద్యాల, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17 డిగ్రీల లోపు నమోదు అవుతున్నాయి. మంగళవారం రాత్రి అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టులో 14.4, దుంబ్రిగుడలో 14.7, పెదబయలులో 15.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రెండు రోజులు భారీ వర్షాలు: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 17, 18 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో 17న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వివిధ మోడళ్లు సూచిస్తున్నాయి. దీని ప్రభావం రాష్ట్రం పై పెద్దగా ఉండబోదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

***రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు – ఈ జాగ్రత్తలు పాటిస్తే 'శీతాకాలం'లో సేఫ్!***

రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సూత్రాలు పాటించడంతో పాటు చిన్నపాటి ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి ఆ వివరాలు తెలుసుకుందాం.నిత్యం వాకింగ్, రన్నింగ్ చేయాలి: శీతాకాలంలో ఎక్కువగా జలుబు, జ్వరం, దగ్గు వంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. ఈ కాలంలో శరీరంలో సరైన రక్త ప్రసరణ జరగక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. రక్త ప్రసరణ సక్రమంగా జరగాలంటే నిత్యం వాకింగ్, రన్నింగ్ అలవాటు చేసుకోవాలి. ఉదయం వేడి నీరు తాగాలి. సీజనల్ పండ్లను తింటే రోగాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండొచ్చు.

***గుండెపోటు వచ్చే అవకాశం:*** ఈ కాలంలో పిల్లలు, వృద్ధులు న్యూమోనియా బారిన పడతారు. దీనికి దూరంగా ఉండాలంటే చల్లని వాతావరణంలో ఎక్కువ సేపు ఉండొద్దు. మంచు కురిసే వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలి. ఈ వ్యాధి బారిన పడకుండా పిల్లలకు టీకా వేయించాలి. వృద్ధులు ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి కాలంలో శరీరంలో రక్త ప్రసరణ తగ్గి గుండె పోటు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధిగమించేందుకు ఆరోగ్య సూత్రాలు పాటించాలి. ఎప్పటికప్పుడు వచ్చే ఆరోగ్య సమస్యల పై తక్షణం చికిత్స తీసుకుంటే శీతాకాలం నుంచి గట్టెక్కినట్లే.

***ఏళ్లనాటి ఒంటి నొప్పులు మళ్లీ:*** శీతాకాలంలో ఏళ్ల నాటి ఒంటినొప్పులు మళ్లీ వస్తుంటాయి. అనేక మంది కీళ్ల నొప్పులతో సతమతమవుతుంటారు. మోకాళ్ల నొప్పి నివారణకు ఎక్కువగా జిగురు పదార్థాలు తీసుకోవాలి. భుజం నొప్పి రాకుండా ఉండాలంటే చేయిని అటూ, ఇటు తిప్పాలని డీఎంహెచ్‌వో సూచించారు. గత కొద్ది రోజులుగా జలుబు, పొడి దగ్గు సమస్యలతో బాధపడుతూ పాడేరు జిల్లా ఆసుపత్రికి సుమారు 100 మంది వచ్చారు. ఓపీకి వస్తున్న వారిలో రోజూ 30 నుంచి 40 వరకు ఈ రకమైన అనారోగ్యంతో వస్తున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణలో సిద్ధమైన గిగ్ వర్కర్ పాలసీ

**దాదాపు 4 లక్షల మందికి లబ్ధి**

**త్వరలో మంత్రిమండలి ముందుకు**

**ఆ తర్వాత మార్పులు చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం**

**బీమా, రక్షణ, ఇతర హక్కుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు**




రాష్ట్రంలో గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్ల ఉద్యోగ భద్రత, బీమా, కనీస వేతనాలకు సంబంధించిన విధాన రూపకల్పన చివరిదశకు చేరుకుంది. తుది ముసాయిదాను సిద్ధం చేసిన కార్మికశాఖ, వచ్చే మంత్రిమండలి సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. మంత్రిమండలిలో చర్చ, సూచనల తర్వాత మార్పులు చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. గిగ్‌వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, దాని ఆధ్వర్యంలో ప్రభుత్వం సంక్షేమ, సామాజిక భద్రత కార్యక్రమాలు అమలు చేయనుంది. బీమా, రక్షణ, ఇతర హక్కుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయనుంది. కార్మికులందరికీ బోర్డు విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేయనుంది. దీని ద్వారా దాదాపు 4 లక్షల మందికి లబ్ధి కలగనుంది.

***అగ్రిగేటర్ల సూచనలు పరిగణనలోకి :***

కార్మికశాఖ ఈ సంవత్సరం ఏప్రిల్ 14న ముసాయిదా బిల్లు రూపొందించి, ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించగా 250కు పైగా విజ్ఞాపనలు వచ్చాయి. పరిశీలించిన కార్మికశాఖ మార్పులు చేసింది. ముసాయిదా బిల్లుపై అగ్రిగేటర్లతో చర్చలు నిర్వహించింది. తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్ల సంక్షేమ నిధికి అగ్రిగేటర్లు, ప్లాట్‌ఫామ్స్ యాజమాన్యాలు ప్రతి లావాదేవీకి వర్కర్‌కు చేసే చెల్లింపుల్లో 2 శాతం జమ చేసేందుకు అంగీకరించినట్లు సమాచారం.ఈ మొత్తాన్ని మూడునెలలకోసారి చెల్లించాలి. సకాలంలో చెల్లించకుంటే ఏడాది జైలు లేదా రూ.2 లక్షల జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలున్నాయి. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడం. అగ్రిగేటర్ల సూచనల మేరకు జైలుశిక్షను తొలగించి జరిమానాలను భారీగా పెంచుతూ ప్రతిపాదనలు చేర్చింది.

***బిల్లులో ప్రధాన అంశాలు ఇవే :***

సంక్షేమ బోర్డుకు కార్మికశాఖ మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కార్మిక, ఆర్థిక, ఐటీ, వాణిజ్యపన్నులు, రవాణాశాఖాధిపతులు, కార్మికశాఖ కమిషనర్ సభ్యులుగా ఉంటారు. బోర్డు సీఈవో మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. కార్మికుల నుంచి నలుగురు, అగ్రిగేటర్ల నుంచి నలుగురు, గిగ్‌వర్కర్ల కోసం పనిచేస్తున్న సంఘాల నుంచి ఇద్దరు సభ్యులు ఉంటారు.రాష్ట్రంలో సేవలు అందిస్తున్న ప్రతి గిగ్, ప్లాట్‌ఫాం వర్కరు బోర్డు కింద రిజిస్టర్ చేసుకోవాలి. ప్రతి మూడు నెలలకోసారి తమవద్ద నమోదైన వర్కర్ల వివరాల్లో మార్పు, చేర్పులను అగ్రిగేటర్లు బోర్డుకు అందజేయాలి.భీమా పథకాలు, సామాజిక భద్రతకు ప్రభుత్వం సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తుంది. సమీకరించిన, కేటాయించిన గ్రాంట్లు, కార్పొరేట్ సమాజిక బాధ్యత నిధులు, వర్కర్ల సమాజిక భద్రత పథకాల కోసం ఇచ్చిన నిధులన్నీ సంక్షేమ నిధిలో ఉంటాయి.వారం రోజుల నోటీసు లేకుండా వర్కర్లను తొలగించడానికి వీల్లేదు. కాంట్రాక్ట్ సమయంలో పేర్కొన్నట్లుగా వారికి సకాలంలో యాజమాన్యాలు చెల్లింపులు చేయాలి. వినియోగదారులను భౌతిక, మానసిక వేధింపులకు గురి చేసినట్లు గుర్తిస్తే వెంటనే తీసేయవచ్చు. అలాగే వర్కర్ల ఉద్యోగ, సామాజిక భద్రత పథకాల చెల్లింపులు, ఇతర ప్రోత్సాహకాలపై ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వ ప్రత్యేక అధికారి ఉంటారు. వర్కర్లు వెబ్‌పోర్టల్ లేదా వివిధ పద్ధతుల్లో చేసిన ఫిర్యాదులపై సంబంధిత అధికారి నెల రోజుల్లోగా విచారణ చేసి ఆదేశాలు జారీ చేస్తారు. ఆ ఆదేశాలపై 90 రోజుల్లో డిప్యూటీ కమిషనర్ హోదాలోని అప్పిలేట్ అధికారికి అప్పీలు చేసుకోవచ్చు.

# ఢిల్లీలోని రాడిసన్ హోటల్ సమీపంలో భారీ శబ్దం

**బాంబు పేలిందని జనం భయాందోళనలు**

**హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు, ఫైరింజన్లు**

**వాహనాలను దారి మళ్లించి క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు**

**బస్ టైర్ పేలడంతోనే శబ్దం వచ్చిందని తేలడంతో ఊపిరి పీల్చుకున్న జనం**

ఢిల్లీలోని రాడిసన్ హోటల్ వద్ద గురువారం ఉదయం ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. దీంతో మరో పేలుడు జరిగిందని జనం వణికిపోయారు. ఓ మహిళ ఫోన్ చేయడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నాయి. వాహనాల రాకపోకలను దారిమళ్లించి ఘటనా స్థలంలో క్షుణ్ణంగా పరిశోధించగా.. బస్ టైర్ పేలడం వల్లే భారీ శబ్దం వచ్చిందని తేలింది. దీంతో స్థానికులతో పాటు పోలీసులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు మీడియాకు ఓ స్టేట్ మెంట్ విడుదల చేశారు. అందులో వెల్లడించిన వివరాల ప్రకారం.గురువారం ఉదయం ఓ మహిళ




ఎమర్జెన్సీ నెంబర్ కు కాల్ చేసింది. తాను గురుగ్రామ్ వెళుతుండగా మహిపాల్ పూర్ ఏరియాలోని రాడిసన్ హోటల్ సమీపంలో పేలుడు శబ్దం వినిపించిందని తెలిపింది. దీంతో తమ సిబ్బంది, ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, అక్కడ ఎలాంటి అనుమానాస్పద ఘటన జరిగినట్లు కనిపించలేదని చెప్పారు. స్థానికులను, వాహనదారులను ఆరా తీయగా ఓ గార్డు అసలు విషయం వెల్లడించాడని తెలిపారు. ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ కు చెందిన ఓ బస్సు ఆ మార్గంలో వెళుతుండగా వెనక టైరు పేలిపోయిందని, దీంతో భారీ శబ్దం వచ్చిందని చెప్పాడన్నారు. అనంతరం ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పేలుడు జరగలేదని నిర్ధారించుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ఢిల్లీ పేలుడు కేసులో కీలక మలుపు

**కాన్పూర్‌లో మరో డాక్టర్ అరెస్ట్!**

**ఎర్రకోట పేలుడు కేసులో కాన్పూర్‌లో డాక్టర్ ఆరిఫ్ అరెస్ట్**

**గతంలో పట్టుబడిన మహిళా డాక్టర్ షాహీన్‌తో నిరంతర సంప్రదింపులు**

**షాహీన్ ఫోన్ రికార్డుల ఆధారంగా ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్న ఏజెన్సీలు**

**ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌తో ఈ పేలుడుకు సంబంధాలపై ఆరా**

**పేలుడు జరిగిన రోజు నుంచి మరో కశ్మీరీ డాక్టర్ అదృశ్యం**



దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు కేసు విచారణలో కీలక పురోగతి చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో కాన్పూర్‌లోని కార్డియాలజీ ఇనిస్టిట్యూట్ నుంచి డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో గత వారం అరెస్టయిన లక్నోకు చెందిన మహిళా డాక్టర్ షాహీన్‌తో ఆరిఫ్ నిరంతరం టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.విచారణ వర్గాల సమాచారం ప్రకారం, డాక్టర్ షాహీన్ ఫోన్ రికార్డులను పరిశీలించినప్పుడు ఆరిఫ్ పేరు వెలుగులోకి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్‌కు చెందిన ఆరిఫ్ నీట్-ఎస్ఎస్ 2024 బ్యాచ్ విద్యార్థి. ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీలో అతను విద్యనభ్యసించినట్లు తెలిసింది.గత వారం అరెస్టయిన డాక్టర్ షాహీన్ షాహిద్.. ఎర్రకోట పేలుడు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు మధ్య కీలక వ్యక్తిగా, ప్రధాన అనుసంధానకర్తగా ఉన్నట్లు ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. జైష్-ఎ-మహమ్మద్ (జేఈఎం), అన్సార్ గజ్వత్-ఉల్-హింద్ (ఏజీయూహెచ్) అనే రెండు ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న ఫరీదాబాద్ మాడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామంలో అద్దెకు తీసుకున్న ప్రాంగణంలో భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకుని, డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనాయ్‌ను అధికారులు అరెస్ట్ చేశారు.మరోవైపు, కశ్మీర్‌కు చెందిన మరో డాక్టర్ నిసార్-ఉల్-హసన్ పేలుడు జరిగిన రోజు నుంచి కనిపించకుండా పోయాడు. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం అతడిని ఉద్యోగం నుంచి తొలగించగా, ఆ తర్వాత అల్-ఫలా యూనివర్సిటీ అతడిని నియమించుకుంది.

## ఏపీలోని అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం

**1985 నుంచి 2025 ఆగస్టు 31 వరకు కటాఫ్**

**120 రోజుల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి**

**మురికివాడల ఇళ్లకు రుసుములో 50 శాతం రాయితీ**

**ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలకు ఈ పథకం వర్తించదు**




ఆంధ్రప్రదేశ్‌లో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ మేరకు "భవనాల నియంత్రణ, శిక్షా విధాన నియమాలు – 2025 (బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ – BPS 2025)" పథకాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జీవో నంబర్ 225ను జారీ చేశారు.ఈ కొత్త పథకం ప్రకారం, 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య కాలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. ఇందుకోసం భవన యజమానులు 120 రోజుల గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా www.bps.ap.gov.in అనే వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. దరఖాస్తుతో పాటు భవన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫోటోలు, నిర్మాణ ప్లాన్, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికేట్, అఫిడవిట్ వంటి పత్రాలను జతచేయాలి.నివాస, వాణిజ్య, సంస్థాగత, పారిశ్రామిక భవనాలకు వేర్వేరుగా పెనాల్టీ ఛార్జీలను ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రుసుము చెల్లించి తమ నిర్మాణాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. 1997 సంవత్సరానికి ముందు నిర్మించిన భవనాలకు పెనాల్టీలో 25శాతం రాయితీ కల్పించారు. అదేవిధంగా, మురికివాడల్లో (స్లమ్ ప్రాంతాలు) ఉన్న ఇళ్లకు రుసుములో 50శాతం భారీ తగ్గింపు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.అయితే, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు, పార్కులు వంటి ప్రదేశాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలకు ఈ %బీపీఎస్% పథకం వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. వివాదాస్పద భూముల్లో ఉన్న కట్టడాలకు కూడా క్రమబద్ధీకరణ వర్తించదు. ఈ పథకం ద్వారా వసూలైన నిధులను పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగిస్తారు. ముఖ్యంగా అన్న క్యాంటీన్లు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, చెరువుల పరిరక్షణ వంటి పనులకు ఈ నిధులను కేటాయించనున్నారు.ఈ అవకాశం కేవలం ఒక్కసారి మాత్రమేనని, అర్హులైన వారందరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్ కుమార్ సూచించారు.

# చైనాలో కుప్పకూలిన బ్రిడ్జి

**కొత్తగా నిర్మించిన బ్రిడ్జికి ఇటీవల పగుళ్లు**

**అప్రమత్తమై వాహనాల రాకపోకలు నిలిపేసిన అధికారులు**

**మంగళవారం ఉన్నట్టుండి బ్రిడ్జిలో కొంత భాగం కూలిపోయిన వైనం**



చైనాలో ఇటీవలే ప్రారంభించిన కొత్త బ్రిడ్జి ఒకటి పాక్షికంగా కూలిపోయింది. రెండు కొండల మధ్య ఉన్న నదిపై నిర్మించిన ఈ బ్రిడ్జి మంగళవారం ఒకవైపు కూలింది. అయితే, బ్రిడ్జికి పగుళ్లు రావడం గమనించిన అధికారులు సోమవారం నుంచే వాహనాల రాకపోకలు నిలిపి వేశారు. దీంతో ప్రాణనష్టం తప్పింది. బ్రిడ్జి కూలిపోతున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.సిచువాన్ ప్రావిన్స్ లో సెంట్రల్ చైనాను, టిబెట్ తో కలిపే హైవేలో భాగంగా 758 మీటర్ల పొడవుతో ఈ బ్రిడ్జిని నిర్మించారు. రెండు కొండలను అనుసంధానిస్తూ నిర్మించిన ఈ బ్రిడ్జిని హాంగ్ కీ బ్రిడ్జిగా వ్యవహరిస్తున్నారు. బ్రిడ్జి కూలడంతో భారీ కాంక్రీట్ దిమ్మలు కింద పారుతున్న నదిలో పడిపోయాయి. దీంతో ఆ ప్రాంతాన్ని దుమ్ము కమ్మేయడం వీడియోలో కనిపిస్తోంది. నిర్మాణ డిజైన్ లోని లోపాల వల్లే బ్రిడ్జి కూలిపోయిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో బ్రిడ్జి కూలడానికి కారణమేంటనే విషయంపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఇంటికి అందం తెస్తాయని ఇలాంటి ఫోటోలు గోడకు పెడితే ప్రతికూల శక్తికి ఆహ్వానం చెప్పినట్లే..



చాలా మంది తమ ఇళ్ల అందాన్ని పెంచడానికి అందమైన ఫోటోలను ఇళ్ల గోడలపై వేలాడదీస్తారు. తమ ఇళ్ల గోడలపై ప్రత్యేకంగా కనిపించే తాజ్ మహల్, బుద్ధుడు, పువ్వులు, జంతువుల ఫోటోలను వేలాడదీస్తారు. అయితే వాస్తు శాస్త్రం ప్రకారం ఈ ఫోటోలలో కొన్నింటిని ఇంట్లో ఉంచుకోవడం వల్ల ప్రతికూల శక్తి వ్యాపిస్తుంది. కనుక వాస్తు ప్రకారం ఇంటి గోడలపై ఏ ఫోటోలను వేలాడదీయకూడదో చూద్దాం. సాధారణంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి అందాన్ని పెంచేందుకు తమ ఇంటి గోడలపై వివిధ రకాల ఫోటోలను (గోడ ఫ్రేమ్‌లు) వేలాడదీస్తారు. ఈ ఫోటోలు ఇంటి అందాన్ని పెంచడమే కాదు ఇంట్లో సానుకూలత, ప్రతికూలతను వ్యాప్తి చేసే శక్తిని కలిగి ఉంటాయి. అవును కొన్ని ఫోటోలు ఇంటికి శ్రేయస్సును తెస్తాయి. అయితే ఇంట్లో వేలాడదీసిన కొన్ని ఫోటోలు ప్రతికూలతను వ్యాపింపజేస్తాయి. అయితే చాలా మందికి ఇంట్లో ఏ ఫోటోలు ఉంచాలో, ఏవి పెట్టుకోకూడదో తెలియదు. ఈ రోజు వాస్తు శాస్త్రం ప్రకారం ఇంట్లో ప్రతికూల శక్తిని వ్యాప్తి చేసే ఏ ఫోటోలు ఇంటి గోడలకు వేలాడదీయ కూడదో ఈ రోజు తెలుసుకుందాం..

### ఇంటి గోడలపై ఎలాంటి ఫోటోలను వేలాడదీయకూడదంటే

**యుద్ధ చిత్రాలు:** యుద్ధానికి సంబంధించిన ఫోటోలు లేదా వేటకు సంబంధించిన చిత్రాలు ఇంట్లో ఉంచకూడదని అంటారు. అవి ఎల్లప్పుడూ ఇంట్లో అశాంతిని కలిగిస్తాయి. ఇంట్లో అసమ్మతి పరిస్థితిని కూడా సృష్టిస్తాయి.

**తాజ్ మహల్ ఫోటో:** కొంతమంది ప్రేమకు చిహ్నంగా తాజ్ మహల్ ఫోటోను ఇంట్లో ఉంచుకుంటారు. అయితే ఈ ఫోటోను ఇంట్లో ఉంచకూడదు. వాస్తు ప్రకారం సమాధి చిత్రాన్ని ఉంచుకోవడం వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి వ్యాపిస్తుందని చెబుతారు.

**దూకుడుతో ఉన్న జంతువుల చిత్రాలు:** బాధ, విచారం, కోపం భావాలను చూపించే ఫోటోలను ఇంటి గోడలపై వేలాడదీయకూడదు. అలాగే దూకుడు జంతువుల చిత్రాలను ఇంటి గోడలపై వేలాడదీయకూడదు. ఇవి ప్రతికూలతను పెంచుతాయి. కనుక ఎల్లప్పుడూ ఆనందాన్ని సూచించే ఫోటోలను మాత్రమే ఉంచుకోవాలి.


**ఏడుస్తున్న శిశువు ఫోటో:** ఇంటి గోడపై ఏడుస్తున్న శిశువు ఫోటోను ఎప్పుడూ వేలాడదీయకండి. అలా చేయడం వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి పెరుగుతుంది.

**మునిగిపోతున్న ఓడ:** కొంతమంది తమ ఇంటి గోడకు మునిగిపోతున్న ఓడ ఫోటోను వేలాడదీస్తారు. అయితే ఇలాంటి ఫోటోలు ఇంట్లో ప్రతికూల శక్తిని పెంచి అశాంతికి కారణమవుతాయి. ఇది ఇంటి ఆర్థిక పరిస్థితిపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

**గులాబీ మొక్క:** కొంతమందికి గులాబీ మొక్కలు అంటే ఇష్టం. అందుకే తమ ఇంటి గోడపై గులాబీ మొక్కల ఫోటోను కూడా వేలాడదీస్తారు. అయితే, ముళ్ళు ఉన్న ఈ మొక్కల ఫోటో ఇంట్లో ప్రతికూల శక్తిని పెంచుతుందని, ఇది ఆర్థిక నష్టానికి కూడా దారితీస్తుందని చెబుతారు.

**జలపాత చిత్రం:** కొంతమంది ఇంట్లో గోడకు జలపాతాల ఫోటోలను వేలాడదీస్తారు. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ ఫోటోలను ఇంట్లో ఉంచడం మంచిది కాదు. ఎందుకంటే ఇది ఆర్థిక సంక్షోభానికి కారణమవుతుంది. నీరు ప్రవహించినట్లే ఇంటి నుంచి కూడా డబ్బు ప్రవహిస్తూ వెళ్ళిపోతుందని నమ్మకం.

## 40ల లోనూ 20లా కనిపించాలంటే.. శనగపిండిలో ఇది మిక్స్ చేసి ప్యాక్ వేస్తే సరి..!



అవును ప్రతి వంటింట్లోనూ తప్పనిసరిగా ఉండే బేసన్ అంటే.. శనగపిండితో మీ అందానికి మరింత మెరుగులు తెలస్తుందని మీకు తెలుసా..? శనగపిండి చర్మానికి మంచి గ్లోని అందిస్తుంది. చర్మానికి టైట్ నెస్ ను అందిస్తుంది. బేసన్‌తో మొహం కడుక్కోవడం వల్ల చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. ఇందుకోసం ఏం చేయాలంటే.. వయసు పెరిగే కొద్దీ మొహంపై ముడతలు, కొంచెం నలుపు రంగు వచ్చేస్తుంటాయి. అయితే దీనికి మంచి పరిష్కారం మీ కిచెన్‌లోనే దొరుకుతుందనే విషయం తెలిస్తే ఆశ్చర్యపోతారు. అవును ప్రతి వంటింట్లోనూ తప్పనిసరిగా ఉండే బేసన్ అంటే.. శనగపిండితో మీ అందానికి మరింత మెరుగులు తెలస్తుందని మీకు తెలుసా..? శనగపిండి చర్మానికి మంచి గ్లోని అందిస్తుంది. చర్మానికి టైట్ నెస్ ను అందిస్తుంది. బేసన్‌తో మొహం కడుక్కోవడం వల్ల చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. ఇందుకోసం ఏం చేయాలంటే.. ఒక స్పూన్ బేసన్‌లో అర టీస్పూన్ గంధం లేదా పసుపు, కొద్దిగా పాలు తీసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఇది చక్కటి ఫేస్ ప్యాక్‌లా మారుతుంది. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడుక్కోవాలి. వారం లో మూడు సార్లు ఇలా వాడితే మంచి రిజల్ట్ ఖాయంగా కనిపిస్తుంది. శనగపిండితో చేసి వాడే ఫేస్‌ప్యాక్ చర్మాన్ని బిగువుగా ఉంచుతుంది. ముఖంపై ముడతలను తగ్గిస్తుంది. క్రమంగా వయసు తగ్గినట్లుగా చూపిస్తుంది. ఈ ఫేస్ ప్యాక్ సహజమైన ఇంట్లోని పదార్థాలతో చేయటం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా అందరూ వాడొచ్చు. ఈ ప్యాక్‌ను వారం లో 3 సార్లు వాడండి. మూడో వారానికి మీరు మీ చర్మంలో తేడా గమనించగలుగుతారు.

## వాల్‌నట్స్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్ని లాభాలో మీకు తెలుసా..? ఆ 3 రోగాలు ఫసక్..!



రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి. వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యం అంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ లు డయాబెటిస్, బరువు తగ్గించడం, ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక ప్రాత పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినటం వల్ల కలిగే మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. వాల్‌నట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వాల్‌నట్స్‌లో ఒమెగా-3 ఫ్యాటి యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. వాల్‌నట్‌లలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి. రోజు రెండు వాల్‌నట్స్ తినటం వల్ల దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వాల్‌నట్‌లు ఫైబర్, ప్రోటీన్‌లకు గొప్ప మూలం, ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి.

## ఏ రాష్ట్రానికి ఎంత తీర ప్రాంతం ఉంది? అతి ఎక్కువ దేనికో తెలుసా.?








మూడు వైపుల నీరు ఓ వైపు భూమి కలిగి ఉన్న కారణంగా మన భారతదేశాన్ని ద్వీపకల్పం అంటారు. దేశంలో మొత్తం 7516.6 కిలోమీటర్ల తీరప్రాంతం కలిగి ఉంది. అయితే ఈ రాష్ట్రం ఎంత కలిగి ఉంది.? అతి ఎక్కువ తీరప్రాంతం కలిగి ఉన్న రాష్ట్రం ఏంటి.? ఈరోజు ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం. 7 కిలోమీటర్లు ఉంది. ఎక్కువ సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఈ రాష్ట్రానికి ఉన్న తీరం 973.7 కి. మీ. గుజరాత్ రాష్ట్రంలో దేశంతో అతి ఎక్కువ సముద్ర తీర ప్రాంతం కలిగి ఉంది. ఇది మొత్తం 1214.7 కిలోమీటర్లు ఉంది. ఎక్కువ సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఈ రాష్ట్రానికి ఉన్న తీరం 973.7 కి. మీ. సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో 906.9 కిలోమీటర్లతో దేశంలో మూడో స్థానంలో ఉంది తమిళనాడు రాష్ట్రం.

కేరళను దేవతల భూమిగా పిలుస్తారు. ఈ సుందరమైన రాష్ట్రంలో 569.7 కిలోమీటర్ల సి షోర్ ఉంది. ఇది నాలుగో తీర ప్రాంతం రాష్ట్రం. జగన్నాథుడి నేల ఒడిశా రాష్ట్రం మొత్తం 476.4 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం కలిగి ఉంది. ఈ రాష్ట్రానిది ఐదో స్థానం. శ్రీ కృష్ణ దేవరాయలు ఏలిన గడ్డ కర్ణాటక రాష్ట్రం మొత్తం 280 కిలోమీటర్ల తీర ప్రాంతం కలిగి ఉంది.ఈ రాష్ట్రాన్ని ఐటీ క్యాపిటల్ అఫ్ ఇండియా అంటారు. గోవా 160.5 కిలోమీటీర్ల సముద్ర తీర ప్రాంతం ఉంది. అయితే ఇది కేంద్రపాలిత ప్రాంతం డామన్ దయ్యూ తో కలుపుకొని ఉంది. కాళీ నిలయం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 157.5 కి. మీ. తీర ప్రాంతం ఉంది. ఇదే దేశంలో అతి తక్కువ తీరం కలిగి ఉన్న రాష్ట్రం. యూనియన్ టెరిటరీలైన అండమాన్ నికోబార్ దీవులు 1962.0 కి.మీ. ఉండగా ఇది దేశంలో అతి ఎక్కువ తీరప్రాంతం కలిగిన ప్రదేశంగా నిలిచింది. లక్షదీప్ దీవులు 132.0 కి.మీ., పాండిచ్చేరి 30.6 కి.మీ. తీర ప్రాంతం కలిగి ఉన్నాయి.

## మీరూ ఇన్ స్టా రీల్స్‌కు బానిసయ్యారా? ఈ అలవాటును సులువుగా వదిలించే చిట్కాలివిగో..



కొంతమంది రీల్స్‌కు బానిసై.. ఈ అలవాటు నుంచి బయటపడలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారు రోజంతా ఫోన్‌లో రీల్స్ స్క్రోలింగ్ చేస్తూ సమయాన్ని వృధా చేస్తుంటారు. కాబట్టి ఈ అలవాటును నియంత్రించడం చాలా ముఖ్యం. మీరు కూడా సెల్ ఫోన్లో రీల్స్ చూస్తూ గంటల తరబడి గడుపుతున్నారా?.. నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రతి ఒక్కరి టైమ్‌ను, కెరీర్‌ను తినేస్తుంది. ఇందులో ఇన్‌స్టా రీల్స్ పిచ్చి నానాటికీ ముదిరిపోతుంది. రీల్స్ మోజులో ఎందరో యువత ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. నిజానికి రీల్స్ వినోదంలో ఒక భాగం మాత్రమే. గతంలో జనం టీవీ చూస్తూ సమయం గడిపేవారు. ఇప్పుడు రీల్స్ చూస్తూ తమ సమయాన్ని గడుపుతున్నారు. కొంతమంది రీల్స్‌కు బానిసై.. ఈ అలవాటు నుంచి బయటపడలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారు రోజంతా ఫోన్‌లో రీల్స్ స్క్రోలింగ్ చేస్తూ సమయాన్ని వృధా చేస్తుంటారు. కాబట్టి ఈ అలవాటును నియంత్రించడం చాలా ముఖ్యం. మీరు కూడా సెల్ ఫోన్లో రీల్స్ చూస్తూ గంటల తరబడి గడుపుతున్నారా? అయితే ఈ అలవాటును మానుకోవడానికి ఈ కింది చిట్కాలను ట్రై చేయండి..

### రీల్స్ చూసే అలవాటును తగ్గించుకోవడానికి నిపుణుల చిట్కాలు..

#### సమయ పరిమితి

రీల్స్ చూడటానికి సమయ పరిమితిని నిర్ణయించుకోవాలి. కొంతమంది రీల్స్‌ను 5 నిమిషాలు చూస్తారు. కానీ మరికొందరు గంటల తరబడి రీల్స్ చూస్తూ గడుపుతారు. కాబట్టి ముందుగా సమయ పరిమితిని నిర్ణయించుకోవాలి. ఉదాహరణకు ప్రతిరోజూ 15 నుంచి 20 నిమిషాలు మాత్రమే రీల్స్ చూడాలి అనే పరిమితిని మీకు మీరే నిర్ణయించుకోవాలి. అంతకంటే ఎక్కువ రీల్స్ చూడకండి. ఫోన్‌లో సోషల్ మీడియా నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయాలి. మీ స్నేహితులు రీల్స్ షేర్ చేస్తే, సోషల్ మీడియాను మళ్లీ మళ్లీ తనిఖీ చేయాల్సి ఉంటుంది. అందుకే నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయాలి.

### కొత్త అలవాట్లను అలవర్చుకోండి

చాలా మంది తమ ఖాళీ సమయంలో రీల్స్ చూస్తారు. కానీ రీల్స్ చూడటానికి బదులుగా, ఖాళీ సమయంలో పుస్తకాలు చదవడం, పాటలు వినడం, డ్రాయింగ్ వేయడం, ఆటలు ఆడటం వంటి కార్యకలాపాలను ప్రాక్టీస్ చేయాలి. ఇది రీల్స్ వ్యసనం నుంచి బయటపడటానికి కూడా మీకు సహాయపడుతుంది.

### మొబైల్ డేటాను ఆఫ్ చేయండి

మీ మొబైల్ డేటాను ఎల్లప్పుడూ ఆన్‌లో ఉంచుకోకండి. ముఖ్యంగా మీరు కుటుంబం, స్నేహితులతో ఉంటే డేటాను ఆఫ్ చేసి, మీ ఫోన్‌ను మీకు దూరంగా ఉంచాలి. ఇది రీల్స్ చూడటం నివారించి, సమయాన్ని ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది.

### డిజిటల్ డిటాక్స్ సాధన చేయాలి

వారానికి ఒక రోజు సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండండి. దీనిని డిజిటల్ డిటాక్స్ అంటారు. వారంలో ఒక రోజున, మీరు మీ మొబైల్‌కు దూరంగా ఉండాలి. ఆ రోజు మొత్తం మీ కుటుంబం లేదా స్నేహితులతో బయటకు వెళ్లి వారితో కొంత సమయాన్ని గడపండి. ఇలా చేయడం ద్వారా క్రమంగా రీల్స్, మొబైల్ వ్యసనాన్ని వదిలించుకోవచ్చు.

### ఫోన్‌ను దూరంగా ఉంచండి

మీ ఫోన్‌ను వీలైనంత వరకు మీ నుండి దూరంగా ఉంచడానికి ప్రయత్నించండి. మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే, మీరు దాన్ని పదే పదే ఆన్ చేసి రీల్స్ చూసే అవకాశం ఉంటుంది. కాబట్టి మీ మొబైల్ ఫోన్‌ను దూరంగా ఉంచండి. అవసరమైనప్పుడు మాత్రమే దాన్ని ఉపయోగించడం అలవాటు చేసుకోండి.

## బీపీ, డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తింటే ఏమవుతుంది..? నిపుణులు ఏం చెబుతున్నారంటే..



రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం.. డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది. అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..? రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే, అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి. అయితే, గోధుమ రంగు మచ్చలు ఉన్న చిటా అరటిపండ్లను మాత్రం తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండుపై ఉన్న ఈ గుర్తులు అరటిపండులోని స్టార్చ్ సహజ చక్కెరగా మారిందని సూచిస్తాయి.. అదనపు సహజ చక్కెర మధుమేహ రోగులకు హానికరం. ఈ ప్రత్యేక విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా అరటిపండ్లను మీ ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు.

# సిమెంట్‌కు పెరగనున్న డిమాండ్

దేశవ్యాప్తంగా సిమెంట్‌కు ఎనలేని డిమాండ్ నెలకొంటున్నది. దీంతో సిమెంట్ తయారీ సంస్థలు తమ ప్లాంట్ల సామర్థ్యాన్ని భారీగా పెంచుకుంటున్నాయి. వచ్చే మూడేండ్లకాలంలో భారత్‌లో మరో 160-170 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తికానున్నదని దేశీయ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వచ్చే మూడేండ్లలో మరో 170 మిలియన్ టన్నుల ఉత్పత్తి దేశవ్యాప్తంగా సిమెంట్‌కు ఎనలేని డిమాండ్ నెలకొంటున్నది. దీంతో సిమెంట్ తయారీ సంస్థలు తమ ప్లాంట్ల సామర్థ్యాన్ని భారీగా పెంచుకుంటున్నాయి. వచ్చే మూడేండ్లకాలంలో భారత్‌లో మరో 160-170 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తికానున్నదని దేశీయ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో వ్యాపార విస్తరణ కోసం ఆయా సంస్థలు రూ.1.2 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టే అవకాశాలున్నాయని పేర్కొంది. గడిచిన మూడేండ్లలో 95 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి జతైంది. భవిష్యత్తులో సిమెంట్‌కు డిమాండ్ అధికంగా ఉండనున్నట్టు అంచనాలు వెల్లడికావడంతో తయారీ సంస్థలు తమ సామర్థ్యాన్ని భారీగా పెంచుకోవడానికి సిద్ధమయ్యాయి.ప్రస్తుతం సిమెంట్ తయారీ సంస్థల రుణాలు తగ్గుముఖం పట్టాయని, అలాగే ఎబిటా కూడా స్థిరంగా ఉన్నదని నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న సిమెంట్‌లో 17 కంపెనీల వాటా 85 శాతంగా ఉన్నదని, ఆయా సంస్థలు మార్చి 31, 2025 నాటికి 668 మిలియన్ టన్నులు సామర్థ్యం కలిగివున్నాయి. దేశీయ సిమెంట్ సంస్థలు ఏకీకరణ దిశగా అడుగులు వేస్తున్నాయని, దీంట్లోభాగంగా అతిపెద్ద ఐదు సిమెంట్ తయారీ సంస్థలు..చిన్న కంపెనీలను కొనుగోలు చేస్తున్నాయని పేర్కొంది. గతమూడేండ్లుగా సిమెంట్‌కు అధికంగా డిమాండ్ నెలకొన్నదని, ప్రైవేట్-ప్రభుత్వ రంగాలు మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయడంతో సరాసరి 9.5 శాతం వృద్ధిని సాధించిందని తెలిపింది.




# టాటా ఏఐజీ సైబర్ ఎడ్జ్ పాలసీ



ప్రముఖ బీమా సంస్థ టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్..తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని సంస్థలు, స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈలపై పెరుగుతున్న సైబర్‌దాడులు, డాటా ఉల్లంఘనల ముప్పు నుంచి రక్షించడానికి ప్రత్యేకంగా 'సైబర్‌ఎడ్జ్' పాలసీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ నేషనల్ హెడ్ నజ్మ్ బిల్గ్రామి మాట్లాడుతూ.. ప్రముఖ బీమా సంస్థ టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని సంస్థలు, స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈలపై పెరుగుతున్న సైబర్‌దాడులు, డాటా ఉల్లంఘనల ముప్పు నుంచి రక్షించడానికి ప్రత్యేకంగా 'సైబర్‌ఎడ్జ్' పాలసీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ నేషనల్ హెడ్ నజ్మ్ బిల్గ్రామి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సైబర్ దాడులు అధికమవుతున్నాయని, అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటని ప్రతియేటా ఇక్కడ 20 వేలకు పైగా దాడులు జరిగి కోట్లాది రూపాయలు నష్టపోతున్నట్టు తెలిపారు.రాబోయే మూడేండ్లలో సైబర్ బీమా పోర్ట్‌ఫోలియో తమ మొత్తం ఫైనాన్షియల్ ప్రీమియంలో దాదాపు 25 శాతం వాటా లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా సైబర్ బీమా రూ.900 కోట్ల స్థాయిలో ఉండగా, ప్రతియేటా రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నదన్నారు. ప్రధానంగా ఆర్థిక సేవలు, ఐటీ, ఎంఎస్‌ఎంఈ రంగాలకు చెందిన సంస్థలపై సైబర్ దాడులు జరుగుతున్నాయని, 2024లో ఈ రెండు రాష్ట్రాల్లో 62 లక్షల మాల్‌వేర్‌లను గుర్తించినట్టు, వీటిద్వారా రూ.19.5 కోట్ల నష్టం వచ్చినట్టు తెలిపారు.

# ఇండియన్? టెకీలకు గుడ్ న్యూస్- హెూల్డర్స్?కు కెనడా ఫాస్ట్ ట్రాక్ వీసాలు!




అమెరికాలోని 'హెచ్-1బీ' వీసాదారులకు కెనడా రెడ్ కార్పెట్- ఫాస్ట్ ట్రాక్ వీసాల జారీకి కెనడా సమాయత్తంఅమెరికాలో ఉద్వాసనలు, ప్రతికూల పరిణామాలను ఎదుర్కొంటున్న వేలాది మంది భారతీయ టెక్ నిపుణులకు కెనడా గుడ్ న్యూస్ వినిపించింది. అమెరికాకు చెందిన హెచ్-1బీ వీసాలను కలిగిన విదేశీ టెకీల కోసం ఫాస్ట్ ట్రాక్ వీసా మార్గాన్ని కెనడా ఆవిష్కరించింది. ఈ విషయాన్నిఫెడరల్‌బడ్జెట్-2025లోకెనడా సర్కారు ప్రతిపాదించింది. అగ్రరాజ్యం అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ సర్కారు కఠినతర వలస విధానాల వల్ల ప్రతికూలంగా ప్రభావితులైన విదేశీ నిపుణులను ఆకర్షించాలని కెనడా లక్ష్యంగా పెట్టుకుంది. కెనడా ప్రభుత్వానికి చెందిన 'అంతర్జాతీయ నిపుణులను ఆకర్షించే వ్యూహం'లో భాగంగా ఈ కొత్త ప్రణాళికను అమలు చేయనున్నారు. తద్వారా కెనడాలోని వివిధ సాంకేతిక రంగాల్లోనిపుణులకొరతను తగ్గించనున్నారు.పరిశోధనలను ప్రోత్సహించేందుకు,ఆవిష్కరణలుచేసే పరిశ్రమలను బలోపేతం చేసేందుకు ఈ విధానందోహదంచేస్తుందని భావిస్తున్నట్లుకెనడాప్రభుత్వబడ్జెట్ డాక్యుమెంట్‌లోప్రస్తావించారు.విదేశీ పరిశోధకులభర్తీకి రూ.10,370 కోట్లుఆరోగ్య సంరక్షణరంగంలోనిపుణుల అంతర్జాతీయహబ్‌గా తమ దేశాన్ని నిలపాలని కెనడాభావిస్తోంది. రీసెర్చ్, అడ్వాన్స్‌డ్ పరిశ్రమల్లోనూ అంతర్జాతీయంగా కీలక స్థానాన్ని పొందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో విదేశాలకు చెందిన పరిశోధకులు, పీహెచ్‌డీలు చేసేవారు, పోస్ట్ డాక్టోరల్ ఫెల్లోలకు జారీ చేసే 'ఫారిన్ క్రెడెన్షియల్ రికగ్నిషన్' ప్రక్రియను సైతం కెనడా క్రమబద్ధీకరించనుంది. 1000 మందికిపైగా విదేశీ పరిశోధకులను భర్తీ చేసుకునేందుకు దాదాపు రూ.10,370 కోట్లను కెనడా ప్రభుత్వం పెట్టుబడి పెట్టనుందని తెలుస్తోంది.భవిష్యత్ కోసం కెనడా భారీ కేటాయింపులుకెనడాలోని ప్రధాన పరిశోధనా సంస్థలైన ఎన్‌ఎస్‌ఈఆర్‌సీ, ఎస్‌ఎస్‌హెచ్‌ఆర్‌సీ, సీఐహెచ్‌ఆర్ కొత్త 'యాక్సిలరేటెడ్ రీసెర్చ్ ఛైర్స్ ప్రోగ్రాం'లను ప్రారంభించనున్నాయి. వీటికోసం రాబోయే 13 ఏళ్లలో కెనడా సర్కారు రూ.6,300 కోట్లను కేటాయించనుంది.'కెనడా ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్' ద్వారా దేశంలోని పరిశ్రమల్లో అధునాతన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చేందుకు రాబోయే 7 ఏళ్లలో రూ.2,500 కోట్లను వెచ్చించనున్నారు.విదేశాలకు చెందిన పీహెచ్‌డీ విద్యార్థులు, పోస్ట్ డాక్టోరల్ ఫెల్లోలను కెనడాకు ఆహ్వానించేందుకు రాబోయే మూడేళ్లలో రూ.839 కోట్లను ఖర్చు చేయనున్నారు.విదేశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లను కెనడాలోని యూనివర్సిటీలు భర్తీ చేసుకునేందుకు రాబోయే 12 ఏళ్లలో రూ.757 కోట్లను వెచ్చించనున్నారు.2026-2027 ఆర్థిక సంవత్సరం నుంచి ఐదేళ్ల పాటు రూ.612 కోట్లను కొత్తగా ఏర్పాటయ్యే 'ఫారిన్ క్రెడెన్షియల్ రికగ్నిషన్ యాక్షన్ ఫండ్'కు కేటాయించనున్నారు. తద్వారా విదేశీ నిపుణులు కెనడాలో స్థిరపడేందుకు వేగంగా అనుమతులు ఇస్తారు. ప్రత్యేకించి ఆరోగ్య సంరక్షణ, నిర్మాణ రంగాల్లో వారికి ప్రాధాన్యత లభిస్తుంది.అమెరికా కఠిన విధానాలతో కెనడాకు ప్రయోజనంతమ విధానాల వల్ల దేశంలో మానవ వనరుల కొరత తగ్గడంతో పాటు అమెరికా అనుసరిస్తున్న కఠిన వీసా విధానాల నుంచి ప్రయోజనం దక్కుతుందని కెనడా భావిస్తోంది. విదేశీ నిపుణులకు సులభ మార్గంగా తమ దేశం నిలవాలని కెనడా కోరుకుంటోంది. గతంలో ఈవిషయాన్ని స్వయంగా కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ కూడా పలుమార్లు చెప్పారు.ట్రంప్? అప్పట్లోనే సినిమా చూపించారు!"కెనడా గొప్ప నిర్ణయం తీసుకుంది. నా ఒకేఒక్క ఆందోళన ఏమిటంటే, ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడు అయినప్పుడు కూడా ఇదే సినిమాను మేం చూశాం. అప్పట్లోనూ ఫాస్ట్ ట్రాక్ పీఆర్ ప్రోగ్రాంను కెనడా ఆరంభించింది. అకస్మాత్తుగా అమెరికా కంపెనీల్లో పనిచేస్తున్న వేలాది మంది హెచ్-1బీ వీసాదారులు సబ్ కాంట్రాక్టుల ద్వారా కెనడాకు వచ్చి పనిచేయడం మొదలుపెట్టారు. అది కెనడా ఆర్థిక వ్యవస్థకు కలిసొచ్చింది. అమెరికాలో మాత్రం నిపుణుల కొరత ఏర్పడింది. కానీ ఈ విధానం హెచ్-1బీ తరహా వీసాలను వ్యతిరేకించే వాళ్లను శాంతింపజేయగలదా?" అని పేర్కొంటూ జేమ్స్ బ్లంట్ ఓ ట్వీట్ చేశారు.

# రెండు రోజుల్లో రూ.3,300.. భారీగా పెరిగిన పుత్తడి ధర



గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం మళ్లీ భగభగమండుతున్నది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్లో పుత్తడికి డిమాండ్ నెలకొనడంతో దేశీయంగా భారీగా పుంజుకుంటున్నది. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో బుధవారం మరో రూ.2,000 పెరిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.1,27,900కి చేరుకున్నది. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం మళ్లీ భగభగమండుతున్నది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్లో పుత్తడికి డిమాండ్ నెలకొనడంతో దేశీయంగా భారీగా పుంజుకుంటున్నది. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో బుధవారం మరో రూ.2,000 పెరిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.1,27,900కి చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.1,25, 900గా ఉన్నది.అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా అంతే స్థాయిలో ఎగబాకి రూ.1,27,300కి చేరుకున్నది. దీంతో గడిచిన రెండు రోజుల్లో గోల్డ్ ధర రూ.3,300 ఎగబాకినట్టు అయింది. బంగారంతోపాటు వెండి పరుగులు పెట్టింది. కిలో వెండి ఏకంగా రూ.5,540 ఎగబాకి రూ.1,61,300కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,127 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, వెండి 51.66 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

# మీకు ట్రావెలింగ్ అంటే చాలా ఇష్టమా? ఈ క్రెడిట్ కార్డ్స్?తో ఫ్లైట్స్??, హెూటెల్? బుకింగ్స్?పై భారీ డిస్కౌంట్స్?!

విహారయాత్రలు, ప్రయాణాలు చేసేవారి కోసం స్పెషల్ క్రెడిట్ కార్డ్స్?-ఇవిఉంటేమీకుభారీగాడబ్బులు ఆదా కావడం గ్యారెంటీ!మీకు ట్రావెలింగ్ అంటే చాలా ఇష్టమా? ఇందుకోసం మీరు పెద్ద బడ్జెట్ వేసుకున్నారా? అయితే ఇది మీ కోసమే. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న కొన్ని క్రెడిట్ కార్డులు వాడితే చాలు. మీ బడ్జెట్?లో ఏకంగా 25 శాతం తగ్గితుంది. సూపర్? కదా!విహారయాత్రలు చేసేవారికి, తరచుగా ప్రయాణాలు చేసేవారి కోసం ప్రస్తుతం మార్కెట్లో చాలానే క్రెడిట్ కార్డులు ఉన్నాయి. వాటిలో 5 బెస్ట్? క్రెడిట్ కార్డుల గురించి ఈ ఆర్టికల్?లో మనం తెలుసుకుందాం.1. ఐసీఐసీఐ బ్యాంక్ మేక్?మైట్రిప్ క్రెడిట్ కార్డ్ : ఈ కార్డుదారులు జాయినింగ్ ఫీజు చెల్లించిన తర్వాత రూ.1000 విలువ చేసే మేక్?మైట్రిప్ వోచర్? ఇస్తారు. దీనిని ఒక ఏడాదిలోపు ఎప్పుడైనా వాడుకోవచ్చు. అలాగే వార్షిక రుసుము చెల్లించిన తరువాత ఇలాంటిదే మరో వోచర్ అందిస్తారు. దానిపై కూడా బోలెడు ఆఫర్లు ఉంటాయి.ఈ క్రెడిట్ కార్డు ఉపయోగించి ఈజీమైట్రిప్? ద్వారా ఫ్లైట్? టికెట్స్? బుక్ చేసుకుంటే, మీకు ఏకంగా 10 శాతం ఇన్?స్టాంట్ డిస్కౌంట్? లభిస్తుంది. హెూటల్ బుకింగ్స్?పై 20 శాతం తక్షణ తగ్గింపు ఉంటుంది. ఇక అంతర్జాతీయ లావాదేవీల విషయానికి వస్తే కేవలం 0.99 శాతం ఫారెక్స్ మార్కప్ మాత్రమే ఉంటుంది.2. హెచ్?డీఎఫ్?సీ బ్యాంక్? 6ఈ రివార్డ్స్? ఎక్స్?ఎల్? ఇండిగో క్రెడిట్ కార్డ్ : ఇది ఒక కో-బ్రాండెండ్ క్రెడిట్ కార్డు. ఈ కార్డు ఉయోగించి వెబ్?సైట్? లేదా యాప్ ద్వారా ఇండిగో ఫ్లైట్? టికెట్స్? బుక్ చేస్తే 6ఈ రివార్డుగా 5 శాతం తిరిగి వస్తుంది.అంతేకాదు అకోర్ హెూటల్? స్టేకుసంబంధించి రూ.5,000 విలువైన ఓ ఓచర్ లభిస్తుంది.3. అమెరికన్? ఎక్స్?ప్రెస్ ప్లాటినమ్? ట్రావెల్ క్రెడిట్ కార్డు : ఈ కార్డుతో ఒక ఏడాదిలోపు రూ.1.9 లక్షలు ఖర్చు చేస్తే 15,000 మెంబర్?షిప్? రివార్డ్ పాయింట్స్ లభిస్తాయి. వీటిని ప్లాటినమ్ ట్రావెల్ కలెక్షన్ లేదా అమెక్స్? ట్రావెల్ ఆన్?లైన్?లో రిడీమ్? చేసుకోవచ్చు. ఒక వేళ మీరు ఈ కార్డుతో ఒక ఏడాదిలో రూ.4 లక్షలు ఖర్చు చేస్తే, మీకు25,000 మెంబర్?షిప్? రివార్డ్? పాయింట్లు పొందుతారు.4. యాక్సిస్ బ్యాంక్ అట్లాస్? క్రెడిట్ కార్డు : ఈ కార్డు ఉపయోగించి ట్రావెల్ ఎడ్జ్? పోర్టల్?లో విమానం టికెట్లు బుక్? చేస్తే ప్రతీ రూ.100కు 5 ఎడ్జ్? మైల్స్? లభిస్తాయి. వీటిని మీరు 1:1 నిష్పత్తిలో రిడీమ్ చేసుకోవచ్చు. అదే విధంగా మీరు ఈ కార్డుతో హెూటల్? బుకింగ్స్ చేస్తే ప్రతీ రూ.100కు 2.5 ఎడ్జ్? మైల్స్? వస్తాయి.5. ఏయూ స్మాల్? ఫైనాన్స్? బ్యాంక్? ఇక్సిగో క్రెడిట్ కార్డ్? : ఈ కార్డు ఉన్నవారు ఇక్సిగో యాప్ లేదా వెబ్?సైట్ ద్వారా విమానం టికెట్లు బుక్? చేసుకుంటే 10 శాతం డిస్కౌంట్ ఇస్తారు. అంతేకాదు హెూటల్ బుకింగ్స్?పై కూడా 10 శాతం డిస్కౌంట్ పొందవచ్చు.నోట్? : క్రెడిట్ కార్డులను అవసరమైన ఖర్చుల కోసమే ఉపయోగించాలి. కేవలం రివార్డులు, డిస్కౌంట్లు, ఆఫర్ల కోసం వాటిని విచ్చలవిడిగా వాడితే, అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. ఈ ఆర్టికల్?లో చెప్పిన అంశాలు కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఇది మీరు గమనించాలి.




# దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లు దేశీయ స్టాక్ మార్కెట్లు



దూసుకుపోతున్నాయి. వరుసగా మూడోరోజూ బుధవా రం కూడా సూచీ లు భారీగా లాభపడ్డాయి. ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లకు లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల వార్తలతో లాభాలతో కళకళలాడాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు దూసుకుపోతున్నాయి. వరుసగా మూడోరోజూ బుధవా రం కూడా సూచీలు భారీగా లాభపడ్డాయి. ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లకు లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల వార్తలతో లాభాలతో కళకళలాడాయి. అమెరికా షట్‌డౌన్‌పై త్వరలో శుభవార్త వెలువడే అవకాశాలుండటం, ఫెడరల్ రిజర్వు మరోసారి వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా సూచీలకు దన్నుగా నిలిచాయి.ఇంట్రాడేలో 800 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ తిరిగి 84 వేల పాయింట్ల పైకి చేరుకున్నది. మార్కెట్ ముగిసే సమయానికి 595.19 పాయింట్లు అందుకొని 84,466.51 పాయింట్ల వద్ద నిలిచింది. మరోసూచీ ఎస్‌ఎన్‌ఈ నిఫ్టీ 180.85 పాయింట్లు ఎగబాకి 25,875.80 వద్ద నిలిచింది.

# రూ.855 కోట్లతో 'రిలయన్స్? ఏఐ వెంచర్'?- అందులో ఫేస్?బుక్? వాటా 30 శాతం




రిలయన్స్?-ఫేస్?బుక్ జాయింట్ ఏఐ వెంచర్?- అందులో రిలయన్స్?ది 70 శాతం వాటా, ఫేస్?బుక్ ఓవర్సీస్?ది 30 శాతం వాటా- రెగ్యులేటరీ ఫైలింగ్?లో వెల్లడిఇండియన్ బిలియనీర్? ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్? ఇప్పుడు కృత్రిమ మేధ సేవల (ఏఐ సర్వీసులు)పై దృష్టి కేంద్రీకరించింది. అందులో భాగంగా త్వరలో రిలయన్స్? ఏఐ వెంచర్?ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. రిలయన్స్? ఎంటర్? ప్రైజెస్?, మెటాకు చెందిన అనుబంధ సంస్థ ఫేస్?బుక్? ఓవర్సీస్?, ఐఎన్?సీ కలిసి ఈ జాయింట్? వెంచర్?ను ప్రారంభించనున్నాయి. ఈ విషయాన్ని రిలయన్స్ఇండస్ట్రీస్?తనరెగ్యులేటరీ ఫైలింగ్?లో పేర్కొంది.రూ.855 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న ఈ జాయింట్ ఏఐ వెంచర్?లో- రిలయన్స్ ఎంటర్?ప్రైజెస్?? వాటా 70 శాతం, మెటా అనుబంధ సంస్థ అయిన ఫేస్?బుక్? ఓవర్సీస్ ఇంక్?? 30 శాతం వాటాను కలిగి ఉంటాయని రిలయన్స్ ఇండస్ట్రీస్?? తన రెగ్యులేటరీ ఫైలింగ్?లో తెలిపింది.రిలయన్స్ ఇండస్ట్రీస్?కు చెందిన అనుబంధ సంస్థ రిలయన్స్? ఇంటెలిజెన్స్? లిమిటెడ్?. ఇది 2025 అక్టోబర్? 24న రిలయన్స్? ఎంటర్?ప్రైజ్? ఇంటెలిజెన్స్? లిమిటెడ్? (ఆర్?ఈఐఎల్?) అనే కొత్త కంపెనీని ప్రారంభించింది. ఈ ఆర్?ఈఐఎల్? అనేది ఎంటర్?ప్రైజ్? ఏఐ సేవలను అభివృద్ధి చేస్తుంది. మార్కెట్ చేస్తుంది. పంపిణీ చేస్తుంది. అయితే ఈ జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గానీ, నియంత్రణ సంస్థల నుంచి గానీ ఎలాంటి అనుమతులు అవసరం లేదని రిలయన్స్ తన రెగ్యులేటరీ ఫైలింగ్?లో పేర్కొంది.లక్ష్యం ఇదే!రిలయన్స్-ఫేస్?బుక్ జాయింట్ ఏఐ వెంచర్? ప్రధాన లక్ష్యం- భారత్?లోని వ్యాపారాల కోసం, అలాగే అంతర్జాతీయ మార్కెట్లో కోసం ఎంటర్?ప్రైజ్ స్థాయి ఏఐ సొల్యూషన్స్? అభివృద్ధి చేయడం. మెటాకు చెందిన ఓపెన్?-సోర్స్? లామా మోడల్స్ ఆధారంగా ఈ ఏఐ వెంచర్ పనిచేస్తుంది. సింపుల్?గా చెప్పాలంటే, మెటాకు చెందిన అధునాతన ఏఐ మోడళ్లను, రిలయన్స్?కు చెందిన డిజిటల్ మౌలిక సదుపాయాలతో కలిపి, వ్యాపారాల కోసం శక్తివంతమైన ఏఐ టూల్స్?ను అభివృద్ధి చేస్తారు. ప్రధానంగా సేల్స్?, మార్కెటింగ్?, ఐటీ, కస్టమర్ సర్వీస్?, ఫైనాన్స్ వంటి వ్యాపార విభాగాలకోసంకస్టమైజ్డ్ఏఐమోడల్స్?నుతయారు చేస్తారు.అందుబాటు ధరలోనే!సాధారణంగా ఎంటర్?ప్రైజ్ స్థాయి ఏఐ సాధనాలు చాలా కాస్ట్?లీగా ఉంటాయి. కానీ రిలయన్స్?, ఫేస్?బుక్? - చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు సైతం ఉపయోగపడేలా అందుబాటు ధరలోనేతమఏఐసెల్యూషన్స్?నుఅందించాలనినిర్ణయిం చాయి.గూగుల్?తో రిలయన్స్ భాగస్వామ్యంముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఓ వైపు? మెటాతో కలిసి ఏఐ వెంచర్? ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది. మరోవైపు గూగుల్?తోనూ భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని ద్వారా ఏఐ-రెడీ డేటా సెంటర్ల ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రతి రంగంలోనూ రిలయన్స్ హవా!భారత్?లో అంబానీల వ్యాపార ప్రపంచం చాలా ప్రత్యేకమైనది అని చెప్పుకోవచ్చు. ముకేశ్ అంబానీ హయాంలో అయితే ఈ కంపెనీ విభిన్న రంగాల్లోకి విస్తరించింది. ముకేశ్ అంబానీ 'జియో' పేరుతో డిజిటల్ సర్వీసులు, టెలికమ్యునికేషన్ సేవలు ప్రారంభించారు. అలాగే రిటైల్?, ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, మీడియా, ఎంటర్?టైన్మెంట్?, ఫైనాన్షియనల్ సేవలు, మాన్యుఫాక్చురింగ్ అండ్ ఇన్?ఫ్రాస్ట్రెక్చర్? వ్యాపారాల్లోనూ దూసుకుపోతున్నారు. ఇప్పుడు రిలయన్స్ ఇంటెలిజెన్స్?, యాడ్?వెర్బ్? టెక్నాలజీస్?, స్కై ట్రాన్?, ఇండియావిన్ స్పోర్ట్స్? లాంటి వాటిని కూడా నడిపిస్తున్నారు.

# బ్యాంకులకు ఎన్‌పీఏల సెగ!: ఇక్రా

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలో మొండి బకాయిలు 2.3 శాతం వరకు పెరిగే వీలున్నదని ప్రముఖ భారతీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తాజాగాఅంచనావేసింది. నిజానికి బ్యాంకుల ఎన్‌పీఏలు గత కొన్నేండ్లుగా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్రా అంచనా ప్రాధాన్యాన్నిసంతరించుకుం టున్నదిప్పుడు. పస్తుత ఆర్థిక సంవత్సరం దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలో మొండి బకాయిలు 2.3 శాతం వరకు పెరిగే వీలున్నదని ప్రముఖ భారతీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తాజాగా అంచనా వేసింది. నిజానికి బ్యాంకుల ఎన్‌పీఏలు గత కొన్నేండ్లుగా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్రా అంచనా ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు. 2021 నుంచి 2025 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎన్‌పీఏలు 9.11 శాతం నుంచి 2.58 శాతానికి తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇవి మళ్లీ బాగానే పెరగవచ్చని ఇక్రా అంటున్నది.ఇదిలావుంటే ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంక్ రుణ వృద్ధి 10.7 శాతం నుంచి 11.5 శాతానికి పెరగొచ్చని ఇక్రా అంచనా వేస్తున్నది. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణలు, పండుగ సీజన్ కలిసొచ్చి క్రెడిట్‌కు డిమాండ్ ఏర్పడిందని చెప్తున్నది. ఆర్బీఐ ద్రవ్యసమీక్షలో తీసుకున్న నిర్ణయాలతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి అదనపు నిధులు రావడం కూడా రుణాల వృద్ధికి దోహదం చేసే అంశమేనని పేర్కొన్నది. కాగా, రిటైల్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)ల నుంచి రుణాలకు డిమాండ్ ఉంటున్నదని చెప్పింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 14 - 11 - 2025

## రోజుకు మూడు గంటలే నిద్రపోతున్న ది ప్యారడైజ్ టీమ్.. వారి కష్టాన్ని చూసి ఫ్యాన్స్ ఫిదా



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి రా రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాతో బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌లో నాని చెప్పిన పంచ్ డైలాగులు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. సాధారణంగా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా పేరున్న నాని ఇలాంటి మాస్ యాక్షన్ రోల్‌లో కనిపించడం అభిమానుల్లోనే కాకుండా ఇండస్ట్రీ వర్గాల్లోనూ ఆసక్తిని పెంచింది. చిత్రబృందం 2026 మార్చి 26న 'ది ప్యారడైజ్'ను గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తోంది. అయితే, ఇటీవల షెడ్యూల్ ఆలస్యం, కార్మికుల సమ్మె వంటి కారణాలతో షూటింగ్ కొంత మందగించింది. అయినప్పటికీ డెడ్‌లైన్‌ను అందుకోవడానికి యూనిట్ నిద్రహారాలు మానేసి తీవ్రంగా కష్టపడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులోని ముచ్చింతల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు చిత్రీకరిస్తున్నారు. సెట్లో నాని, శ్రీకాంత్ ఓదెలతో పాటు మొత్తం టీమ్ రోజుకు కేవలం మూడు గంటలే నిద్రపోతూ, మిగతా సమయాన్ని షూటింగ్‌కి కేటాయిస్తున్నారని సమాచారం. ఈ డెడికేషన్ చూసిన సినీ అభిమానులు "డెడ్‌లైన్ కోసం ఇంతలా కష్టపడుతున్నారా?" అని ఆశ్చర్యపోతున్నారు. సోషల్ మీడియాలో నాని పట్ల ప్రశంసల వర్షం కురుస్తోంది. ఓటీటీ రైట్స్ విషయానికి వస్తే షూటింగ్ పూర్తికాకముందే భారీ రేటుకు అమ్ముడైన ప్రాజెక్ట్ ఇదేనని ఇండస్ట్రీ టాక్. ఒక ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ముందుగానే భారీ మొత్తాన్ని చెల్లించి రిలీజ్ షెడ్యూల్ కూడా ఫిక్స్ చేసిందట. 'ది ప్యారడైజ్' గ్లింప్స్‌లో నాని పవర్‌ఫుల్ డైలాగులు, అదిరిపోయే బీజీఎం, స్టైలిష్ ప్రెజెంటేషన్ సినిమాపై హైప్‌ను మరింత పెంచాయి. ఇక ఈ సినిమాలో విలన్ పాత్రలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నటిస్తున్నారు. చాలా రోజుల తర్వాత విలన్ రోల్‌లో కనిపించబోతున్న ఆయన ప్రెజెన్స్ సినిమా రేంజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. గతంలో 'బుజ్జిగాడు', 'కన్నప్ప' చిత్రాల్లో కీలక పాత్రలు చేసిన మోహన్ బాబు, ఇప్పుడు నానితో తలపడబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన ప్రత్యేక శిక్షణ తీసుకుని ఫిట్‌గా మారినట్లు తెలుస్తోంది.




## సుమ తనయుడి కొత్త సినిమా.. 'మౌగ్లీ' టీజర్ విడుదల

టాలీవుడ్ స్టార్ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మౌగ్లీ 2025' ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ విన్నర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సినిమాలో రోషన్ సరసన సాక్షి సాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. వైవా హర్ష ముఖ్య పాత్రలో కనిపించనున్నాడు. కాలా భైరవ సంగీతం అందిస్తున్నాడు.

## మా మూవీలో విలన్ ఎవరో ఊహించలేరు: అల్లరి నరేశ్



"నేనిప్పటివరకు చాలా జానర్స్ చేశాను. కానీ '12ఏ రైల్వే కాలనీ' లాంటి థ్రిల్లర్స్ చేయలేదు. ఈ సినిమా చూసి రెండు మూడు చోట్ల జర్క్ అవుతారు. మా మూవీలో విలన్ ఎవరు? అని ఊహించలేరు" అని 'అల్లరి' నరేశ్ చెప్పారు. 'పొలిమేర, ?పొలిమేర 2' చిత్రాల ఫేమ్ డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందించి, షో రన్నర్‌గా వ్యవహరించారు. నాని కాసరగడ్డ దర్శకత్వంలో 'అల్లరి' నరేశ్, కామాక్షీ భాస్కర్ల జోడీగా నటించారు. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న రిలీజ్ కానుంది. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ%-% "నవంబర్ 21 తర్వాత నాని అనే నా పేరు గట్టిగా వినిపిస్తుందని బలంగా నమ్ముతున్నాను" అని చెప్పారు. "ఈ సినిమా తర్వాత నన్ను ఆరాధన అని పిలుస్తారనే నమ్మకం ఉంది" అన్నారు కామాక్షి. "సస్పెన్స్ థ్రిల్లర్స్‌ని ఎంజాయ్ చేసేవారికి మా సినిమా ఓ మంచి ట్రీట్" అని అనిల్ విశ్వనాథ్ చెప్పారు.

# నా వల్ల కాదన్నా వినలేదు..



గత కొద్ది రోజుల నుంచి సినిమాల్లో బూతు కంటెంట్ మరీ ఎక్కువైపోతుంది. హీరో, హీరోయిన్ల మధ్య ఇంటిమేట్ సీన్స్ ఉండటం వల్ల ఫ్యామిలీ చిత్రాలు తగ్గిపోయాయి. అలాగే చాలామంది కుటుంబంతో కలిసి చూసేందుకు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అలాంటి సీన్స్ చేయడానికి మాకూడా ఇబ్బందిగానే ఉందంటూ ఓ నటి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె మరెవరో కాదు మంగళవారం, తండేల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న దివ్య పిళ్లై. ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఎన్నో సినిమాల్లో గ్లామర్ రోల్స్‌లో నటించి ప్రశంసలు, విమర్శలు పొందింది. తాజాగా, ఇంటర్వ్యూలో పాల్గొన్న దివ్య తన తొలి సినిమాపై షాకింగ్ కామెంట్స్ చేసింది."నేను 'కళాపురుష్' అనే మలయాళం సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్‌లో నటించా. దర్శకుడు ఈ సీన్ గురించి వివరించిప్పుడు ఒప్పుకోలేదు. చుట్టూ జనం ఉండగా.. కెమెరాలలో రికార్డ్ అవుతుండగా నా వల్ల కాదని చెప్పేశాను. కోపం, బాధ ఇలా ఏ ఎమోషన్ అయినా చేస్తాను కానీ ఇంటిమేట్ సీన్స్‌లో చేయడం నా వల్ల కాదని చెప్పాను. అయినా వినలేదు.. డైరెక్టర్ చెప్పింది చేయాలని అన్నారు. కానీ ఆ తర్వాత నేను కూడా ఆలోచించా.. ఇలాంటి సీన్స్‌లో చేస్తే ప్రజలు నా గురించి, నా వ్యక్తిత్వం గురించి ఏమనుకుంటారో అనుకున్నా. కానీ టొవినో థామస్ కోసం షూటింగ్ పూర్తి చేశా. 80 కేజీల బరువు ఉన్న నటుడు నాపై పడుకుని ఉన్నప్పుడు కెమెరా పొజిషన్‌కు తగినట్లుగా ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వాలి. కెమెరా ఉన్నంతసేపు అతడి కింద నలిగిపోవాల్సిందే. ఆ సమయంలో ముద్దును కూడా ఎంజాయ్ చేయలేం. లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా ఆ ఫీలింగ్ ఫేస్‌లో చూపించకూడదు. సహ నటుడు ఏం చేసినా కట్ చెప్పే వరకు భరిస్తూ ఉండాల్సిందే" అని చెప్పుకొచ్చింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ గురించి తెలుసుకున్న వారంతా ఆశ్చర్యపోతున్నారు.

## భావోద్వేగాలు.. జీవిత సత్యాలు



విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'రోలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో, హీరోయిన్లుగా నటించారు. తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ, 'ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మా సినిమాపై ప్రశంసలు కురిపించారు. రియలిస్టిక్ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో సినిమాను అద్భుతంగా చేశారని అభినందించడం మా చిత్ర యూనిట్‌కు కొత్త ఎనర్జీ వచ్చింది. మ్యూజిక్ పై కూడా ఆయన ప్రశంసలు కురిపించారు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ లాంచ్ చేసిన మా సినిమాలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'ఖుషి' డైరెక్టర్ శివ నిర్వాణ మా సినిమా టీమ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రేక్షకులకు ఈ సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని భరోసా ఇచ్చారు. హీరో నాగార్జున పల్లా అథ్లెటిక్స్‌లో నేషనల్ గోల్డ్ మెడలిస్ట్. యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరిస్తాడు' అని తెలిపారు. 'నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఇదే టీంతో మరో ప్రాజెక్టు చేయడానికి సిద్ధమవ్వడం చాలా సంతోషంగా ఉంది' అని హీరో నాగార్జున పల్లా చెప్పారు. నిర్మాత సౌమ్య చాందిని పల్లా మాట్లాడుతూ, 'ఇదొక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైంది. సినిమా బాగా వచ్చింది' అని అన్నారు.

## 'మాయాబజార్', 'పాతాళ భైరవి' కెమెరానే 'కాంతా' కోసం వాడాం: దగ్గుబాటి రానా



దుల్కర్ సల్మాన్, సముద్రఖని, దగ్గుబాటి రానా, భాగ్యశ్రీ భోర్సే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం కాంతా. ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. నటుడు రానా దగ్గుబాటి. కాంతా సినిమా రెట్రో స్టైల్లో వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా సాంకేతిక అంశాలపై మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన పాత క్లాసిక్ సినిమాలకు ఉపయోగించిన కెమెరానే 'కాంతా' చిత్రీకరణకు వాడినట్లు రానా తెలిపారు. 'కాంతా' కోసం ఉపయోగించిన కెమెరాకు గొప్ప చరిత్ర ఉంది. అది కేవలం పాత కెమెరా కాదు, తెలుగు సినిమా గర్వించదగిన క్లాసిక్స్ అయిన 'మాయాబజార్', 'పాతాళ భైరవి' వంటి గొప్ప చిత్రాల చిత్రీకరణకు ఉపయోగించిన మిచెల్ కెమెరా. ఈ కెమెరానే కాంతా కోసం వాడాం అంటూ రానా చెప్పుకోచ్చాడు. అంతేగాకుండా ఈ సినిమాలో వాడిన ప్రతి కారు కూడా దుల్కర్ చాలా దగ్గరుండి సెలెక్ట్ చేశాడు. కొత్త కారు తీసుకువస్తే.. ఆ ఇయర్‌లో ఆ మోడల్ విడుదల కాలేదంటూ వాదించేవాడంటూ రానా తెలిపాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332